వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం12, మే, 2023 16 పేజీలు



## గిరకతాటిచెట్టు ఎక్కి కల్లుతీసిన మంత్రి ఎర్రబెల్లి



16లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామంలో గత మూడుసంవత్సరాల క్రితం తాను పంపిణీచేసిన గిరకతాడుకి కల్లు పారుతుండడంతో గమనించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గురువారం గిరక తాటిచెట్టు ఎక్కి కల్లుతీసి ఆ కల్లును తాగారు.

# చిల్లర కాంటాల దందా



8 లో..

రైతులను మోసం చేస్తున్న దళారులు

రైతుకు ఇచ్చే డబ్బులో పర్సంటేజ్

రూ.3నుండి 5వరకు కటింగ్

ఒక క్వింటాకు 5,6కేజిల తేడా వస్తుందని ఆరోపిస్తున్న రైతులు

మహబూబాబాద్, ప్రభాతవార్త

జిల్లాకేంద్రంలో చిల్లర కాంటా దందా రోజురోజుకు విపరీతంగా పెరుగుతూ రైతులను మోసం చేస్తున్నారు. సమీపంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఉన్న ఒ పాతబిల్డింగ్‌లో యదెచ్ఛగా చిన్న కాంటాలతో రైతుల వద్ద సరుకును విక్రయిస్తూ కాంటాలో మోసం, రైతుకు ఇచ్చే డబ్బుల నుండి పర్సంటేజ్ రూ.3నుండి 5వరకు కటింగ్ చేసి ఇస్తున్నారు. మార్కెట్ సమీపంలో ఉన్న నర్సంపేట రోడ్‌లో బడా వ్యాపారి చిల్లర దుకాణం పేరుతో రైతులను మోసం చేస్తున్నారు.

# మావోయిస్టుల గుట్టు రట్టు




8 లో..

76.53 లక్షల నగదు, ఇతర వస్తువుల స్వాధీనం

మవోయిస్టులకు సహకరిస్తున్న నలుగురి అరెస్ట్

పత్రికా సమావేశంలో వెల్లడించిన ఎస్పీ సురేందర్‌రెడ్డి

భూపాలపల్లి, మే11, ప్రభాతవార్త:

నిషేదిత మావోయిస్టులకు చేరాల్సిన నగదుతో పాటు ఇతర వస్తువులను పోలీసుల ఆకస్మిక తనిఖీలో బయట పడగా స్వాధీనం చేసుకున్నారు. పెద్ద ఎత్తున మావోయిస్టులకు చేరాల్సిన రూ. 76,57,000 నగదుతో పాటు ఇతర వస్తువులను జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు.

## ఎంసీహెచ్ ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



16లో..

జనగామ రూరల్, ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలోని చంపక్‌హిల్స్‌లోగల ఎంసీహెచ్ ఆస్పత్రిని గురువారం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలని, ఆస్పత్రికి వచ్చిన ప్రతీ గర్భిణీ స్త్రీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని,

## మంత్రి వద్దకు సిఎం నిధుల పంచాయితీ



16లో..

ప్రభాతవార్తప్రతిధి, మహబూబాబాద్: మహబూబాబాద్ మున్సిపాల్టీకి సిఎం తన నిధుల నుండి 50కోట్లు మంజూరు చెయ్యగా ఆ నిధులను ఎమ్మెల్యే తన ఇష్టాను సారంగా వార్డు సభ్యులకు తెలియకుండానే సంబందంలేని వ్యక్తులకు కేటాయించడంపై కౌన్సిలర్లు గురువారం మంత్రివద్ద తమ గోడును వెళ్లబోసుకున్నారు.

# మండల, జిల్లా స్థాయిలో సీఎం కప్ పోటీలకు ఏర్పాట్లు

**- కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**



**కొత్తగూడెం, మే 11 – ప్రభాతవార్త:** రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు సీఎం కప్ టోర్నమెంట్ మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో 15 నుంచి 36 ఏళ్ల వయస్సు కలిగిన యువతీ, యువకులకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కలెక్టర్ అనుదీప్ తెలిపారు. మండల సానతయిలో మే 15 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించే ఐదు క్రీడలు అథ్లెటిక్స్, కబడ్డీ, ఫుట్‌బాల్, ఖోఖో, వాలీబాల్ పోటీల్లో 15 నుంచి 36 ఏళ్ల వయస్సు కలిగిన యువతీ, యువకులు పాల్గొనవచ్చని అన్నారు. మండల కమిటీలలో ఎంపీపీ చైర్మన్‌గా, జెడ్పీటీసీ, ఎంపీడీవో, తహసీల్దార్, ఎంఈవో, గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయుడు, ఎస్ఐ, పీఈటీలు సభ్యులుగా ఉంటారన్నారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో మండల స్థాయిలో మొదటి స్థానంలో ఎంపికైన జట్లు జిల్లాస్థాయి క్రీడల్లో పాల్గొంటాయని తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు మెరిట్ సర్టిఫికెట్లను అందజేస్తామన్నారు. జిల్లాస్థాయిలో మే 22 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే పోటీల్లో బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్, బాక్సింగ్, హ్యాండ్ బాల్, స్విమ్మింగ్, రెజ్లింగ్‌లతో పాటు మండల స్థాయిలో నిర్వహించే 5 క్రీడలను కలుపుకొని మొత్తం 11 క్రీడల్లో పోటీల్లో నిర్వహిస్తారన్నారు. ఈ కమిటీలో కలెక్టర్ చైర్మన్‌గా, జిల్లా ఎస్పీ వైస్ చైర్మన్‌గా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కో వైస్ చైర్మన్, డీవైఎస్‌వో కన్వీనర్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు లేదా కార్యదర్శి డీఈవో, పరిశ్రమల శాఖ జీఎం, మున్సిపల్ కమిషనర్ సభ్యులుగా ఉంటారని అన్నారు. రాష్ట్రస్థాయిలో వ్యక్తిగత విజేతలకు ప్రథమ బహుమతి కింద రూ. 20వ వేలు, ద్వితీయ బహుమతిగా రూ.15 వేలు, తృతీయ బహుమతిగా రూ.10 వేలు నగదు రూపంలో, టీం రూపంలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ. లక్ష, ద్వితీయ బహుమతిగా రూ.75 వేలు, తృతీయ బహుమతిగా రూ.50 వేలు నగదు రూపంతో పాటు సీఎం కప్‌ని అందజేస్తారని, అర్హత, ఆసక్తి ఉన్న క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

# నేడు ఖమ్మంలో ఫుడ్ ప్రాసెసింగ్ మిషనరీ ప్రదర్శన

**ఖమ్మం, మే 11, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి పథకం – తయారీ సంస్థల క్రమబద్ధీకరణ క్రింద జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 9. గంటల నుండి సాయంత్రం 4. గంటల వరకు భక్తరామదాసు కళాక్షేత్రం, పాత బస్ స్టేషన్ దగ్గర ఖమ్మంలో ఫుడ్ ప్రాసెసింగ్ మిషనరీ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ అజయ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అష్టలక్ష్మి ఎంటర్ ప్రైజెస్, కార్తికేయ ఎంటర్ ప్రైజెస్, బెస్ట్ ఇంజనీర్ సంస్థల ద్వారా రోస్టర్ ఆయిల్ ఎక్స్‌పెల్లర్, పల్వరైజర్, దాల్‌మిల్, ఇండియన్ స్నాక్స్ మేకింగ్, ఎక్విప్మెంట్ అన్ని రకాల ఫుడ్ ప్రాసెసింగ్ మిషనరీలను ప్రదర్శింప చేయబ డతాయని తెలిపారు. వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పేందుకు అనేక అవకాశాలు ఉన్నాయని, వ్యవసాయ ఆధారిత యూనిట్లను నెలకొల్పేం దుకు ఔత్సాహికులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఉత్సాహ వంతులకు ఈ రోజునే స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడునని తెలిపారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, నిరుద్యోగ యవత, రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జనరల్ మేనేజర్ అజయ్ కుమార్ కోరారు.

# నిషేది సీపీఐ మావోయిస్టు పార్టీ అగ్రనాయకులు స్వార్ధ ప్రయోజనాల కోసమే సభ్యులను బలి చేస్తున్నారు

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



**కొత్తగూడెం క్రైం, మే 11 – ప్రభాతవార్త:** నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన అగ్ర నాయకులు తమ కుటుంబాల కోసం, స్వార్ధ ప్రయోజనాల కోసం విలాసవంతమైన జీవితాలను గడపటం కోసం అమాయకులైన కింది స్థాయి నాయకులను, దళ సభ్యులను చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు వాడుకుంటున్నారని ఎస్పీ వినీత్ ఒక ప్రకటనలో వెల్లడించారు. సరిహద్దు ఏజెన్సీ గ్రామాల్లో నివసిస్తున్న అమాయకపు ఆదివాసీ యువతీ యువకులను బలవంతంగా పార్టీలోకి చేర్చుకొని వారి చేతికి తుపాకులు, పేలుడు సామాగ్రి ఇచ్చి పోలీసులపై దాడి చేయడానికి పంపుతూ వారికి జీవితాలే లేకుండా చేస్తున్నారు. కాంట్రాక్టర్లు , రైతులు, నాయకులను బెదిరిస్తూ అమాయకులైన కింది స్థాయి కేడర్‌తో డబ్బులు వసూలు చేయిస్తున్నారు. సరిహద్దు ఏజెన్సీ గ్రామాల్లోని యువతను చదువుకోనీయకుండా వ్యవసాయం చేయనీయకుండా బలవంతంగా వారిచేతికి తుపాకులను ఇచ్చి వారి జీవితాలను నాశనం చేస్తున్నారు. మావోయిస్టు పార్టీ అగ్రనాయకులు తమ స్వార్ధప్రయోజనాల కోసం పన్నిన కుట్రను గ్రహించని కిందిస్థాయి అమాయక దళ నాయకులు, సభ్యులు ప్రభుత్వాలు చేపడుతున్న అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారు. అమాయకులైన రైతులను చంపడం, ఆదివాసీలు సంచరించే ప్రదేశాల్లో బాంబులు పెట్టి మూగజీవాలను బలితీసుకోవడం, కాంట్రాక్టర్లను బెదిరించడం, ఇన్ఫార్మర్ల నెపంతో తమ ఆదివాసీలను చంపడం, కర్తవ్యంలో భాగంగా విధులు నిర్వహిస్తున్న పోలీసులపై దాడులు చేయడం లాంటి చట్ట వ్యతిరేక పనులకు పాల్పడుతున్నారు. ఇందులో భాగంగానే ఇటీవల దంతేవాడలో డీఆర్జీ పోలీసులపై దాడికి పాల్పడి అమాయకులైన 13 మంది ఆదివాసీల ప్రాణాలను బలిగొన్నారు. ఏజెన్సీ ప్రాంతాలు అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని అమాయకులైన ఆదివాసీలకు మాయమాటలు మావోయిస్టు పార్టీ నాయకులు తమ పబ్బం గడుపుకుంటున్నారు. ఇప్పటికైనా నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ అగ్రనాయకుల కుట్రను గమనించి కిందిస్థాయి నాయకులు, దళ సభ్యులు లొంగిపోయి తమ కుటుంబాలతో కలిసి జీవించడానికి జనజీవన స్రవంతిలో కలవాలని విజ్ఞపినత చేస్తున్నాము. లొంగిపోయిన వారికి ప్రభుత్వం నుంచి అందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను అందేలా జిల్లా పోలీసుశాఖ కృషి చేస్తుంది.



# మంత్రి పువ్వాడ విస్తృత పర్యటన

**-పలు వివాహ వేడుకలు, గృహ ప్రవేశాలకు హాజరు**

**-నూతన దంపతులకు ఆశీర్వాదాలు**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** గురువారం ఖమ్మంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు శుభకార్యాలయాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇందో ఖాతార్ మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ తనయుడు మృగేందర్ ఐఏఎస్, శ్వేత్ సుమన్ ఐఏఎస్‌ల వివాహానికి హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. గణేష్ గార్డెన్స్ నందు జరిగిన భూక్యా మల్సూర్ నాయక్ కుమార్తె ప్రీతి, వెంకన్నల వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. రేగులచలక గ్రామంలో మద్దెల వెంకటేశ్వర్లు కుమారుడు విజయ్‌భాస్కర్, వెంకట నీలిమల వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. పండితాపురం గ్రామం శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు జరిగిన చల్లా బాబు కుమారుడు శ్రీనివాస్ లోకేశ్వరిల వివాహానికి హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. ఖమ్మం నగరం 2వ డివిజన్ పండితాపురంలో నూతనంగా నిర్మించిన టీఆర్ఎస్ నాయకుడు గోపి రాజేందర్ నూతన గృహప్రవేశానికి హాజరై వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఖమ్మం జీఎస్ఆర్ శబరి ఫంక్షన్ హాల్‌లో జరిగిన పాలకుర్తి నాగ మల్లిక, చైతన్యల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలోని ఆర్‌కే గార్డెన్స్ నందు జరిగిన టీఆర్ఎస్ మండల నాయకుడు మీగడ శ్రీనివాస్ కుమారుడు రాజా ప్రతాప్, జ్యోతిల వివాహానికి హాజరై దంపతులను ఆశీర్వదించారు. వారి వెంట జెడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజ్, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోండి

**-పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్**

**ఖమ్మంక్రైం, ప్రభాతవార్త:** పలు ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీ రంగంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ఈ నెల 21వ తేదీన నగరంలోని ఎస్ బిఐటీ ఇం జనీరింగ్ కాలేజ్ ఆవరణలో



మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్ వారియర్ తెలిపారు. ఈ జాబ్ మేలాకు సంబంధించిన పోస్టర్లను పోలీస్ కమిషనర్ గురువారం ఆవిష్కరించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ.. వంద వరకు ప్రైవేటు, కార్పొరేట్ కంపెనీలు రానున్న ఈ జాబ్ మేళా ద్వారా సుమారు నాలుగు వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఉత్సాహ వంతులైన యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. అర్హులైన వారు వారి పూర్తి వివరాలు స్థానిక పోలీస్ స్టేషన్‌లలో ఈనెల 18వ తేదీలోపు స్వయంగా సమర్పించాలని సూచించారు. దీనికి సంబంధించిన దరఖాస్తు కూడా ఆయా పోలీస్ స్టేషన్‌లలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. జాబ్ మేళా అనం తరం ఉద్యోగాల నియామక వివరాలు తెలియజేయ బడుతుందని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులను ప్రోత్సహిం చాలనే ఉద్దేశ్యం తో పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. అనేక కంపెనీలు వస్తున్నందున కనీసం 10 రిసమ్ ఫైల్స్ తయారు చేసుకుని రాగలరని అభ్యర్థులకు సూచన ఇచ్చారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సీసీ ఆర్బీ ఏసీపీ వెంకటస్వామి, సిఐ తుమ్మ గోపి, చందం (హెచ్ఆర్) పాల్గొన్నారు. వివరాల కోసం సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు ఆర్ సీటీసీ తిరుపతి 8712659238, ఆర్ఐ అడ్మిన్ రవి 8712659234, ఆర్ఎస్ఐ సతీష్ 9866919343, హెచ్ఆర్ చందర్ 9000937805లను సంప్రదించాలని తెలియజేశారు.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



# చెట్టును ఢీ కొన్న ఐటిడిఏ వాహనం

-జలగలంచ వద్ద ఘోర దుర్ఘటన
-ఒకరు దుర్మరణం .. మరొకరికి తీవ్రగాయాలు
-వేగంగా వెళ్తూ అదుపు తప్పి చెట్టుకు ఢీ
-క్షతగాత్రుడిని వరంగల్ ఆసుపత్రికి తరలింపు
-రోడ్డు వెడల్పు లేకపోవడమే కారణమా ..?



తాడ్వాయి, ప్రభాతవార్త :
ఏజెన్సీ ప్రాంతమైన తాడ్వాయి పసరా మధ్యలో ఐటిడిఏ వాహనం ఒకటి వేగంగా వెళ్తూ అదుపు తప్పి చెట్టును ఢీ కొన్న సంఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందారు. మరోకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్స్ లో వరంగల్ ఆసుపత్రికి తరలించారు. ప్రయాణికుల కథనం ప్రకారం ఏటూరునాగారం ఐటిడిఏలో పనిచేస్తున్న మెకానిక్ అలీంముద్దీన్ మరోకరు కలిసి కార్యాలయం పనినిమిత్తం హన్మకొండకు వెళ్ళారు. పనులు ముగించుకుని తిరిగి వస్తున్న క్రమంలో తొందరగా పోవాలని వాహనాన్ని వేగంగా నడిపించారు. ఏటూరునాగారం నుండి మరొక వాహనం ఎదురుగా వెళ్తుండడంతో ఆ వాహనాన్ని తప్పించపోయి చెట్టుకు ఢీ కొట్టింది. ఈ సంఘటనలో డ్రైవర్కు తీవ్ర గాయాలు కాగా వాహనంలో ఎడమ పక్క కూర్చున్న వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందారు. ఐటిడిఏ వాహనం బలంగా చెట్టును ఢీ కొనడంతో నుజ్జునుజ్జు అయిపోయింది. ఈ సంఘటన జరిగిన కొద్ది సమయానికి రోడ్డు వెంట వెళ్తున్న ప్రయాణికులు సంఘటనను చూశారు. అంబులెన్స్ కు సమాచారం అందించి వరంగల్ ఆసుపత్రికి తరలించారు. పసరా – తాడ్వాయి మధ్యలో, ఏటూరునాగారం – తాడ్వాయి మధ్యలో రోడ్డు ఇరుకుగా ఉండడంతో ప్రతి రోజు ఒక సంఘటన జరుగుతుంది. రోడ్డు వెడల్పు లేకపోవడం కారణమని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు వెడల్పు చేయాల్సిందిగా కోరుతున్నారు. వచ్చే మేడారం మహాజాతరను పురస్కరించుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డు వెడల్పు చేసేందుకు కోట్లాది రూపాయల నిధులను ఆరు నెలల క్రితమే మంజూరు చేశారు. కానీ సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేస్తూ రోడ్డు వెడల్పు పనులను చేయడం లేదని అంటున్నారు. ఇప్పటికైనా రోడ్డు వెడల్పు పనులను చేపట్టినట్లు అయితే రోజు జరిగే ప్రమాదాలు నివారణ జరిగే అవకాశం ఉంది. తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వరరావు, పసరా సీఐ శంకర్ సంఘటన స్థలాన్ని సందర్శించి ప్రమాదం జరిగేందుకు కారణాలను తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేరాలు-దారుణాలు

### విద్యుత్ షాక్‌తో లేగ దూడ మృతి



వెంకటాపూర్, మే 11, ప్రభాతవార్త :
వెంకటాపూర్ మండలంలోని ఎల్లారెడ్డి పల్లె గ్రామానికి చెందిన బైకాని రాజయ్య లేగదూడ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై మరణించింది. గ్రామ శివారులో ఉన్న ట్రాన్ ్ఫార్మర్ దగ్గర్లో ఉదయం మేతకు వెళ్లిన లేగ దూడ కరంటు షాక్ కొట్టి మృత్యువాత పడింది. లేగ దూడ మృతితో రూ. 25 వేల ఆర్థిక నష్టం జరిగిందని రాజయ్య తెలిపారు. విద్యుత్ అధికారులు రాజయ్యకి నష్టపరిహారం ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### పేదలందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

-టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యానాల అనంతరెడ్డి



గోవిందరావుపేట ప్రభాతవార్త:
నిరుపేదలందరికీ ప్రభుత్వం ఇల్లు, ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి యానాల అనంతరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పసర గ్రామంలో గుడిసెలు వేసుకున్న పేదలతో పార్టీ నాయకులు జరిపిన సమావేశంలో అనంతరెడ్డి మాట్లాడారు. ఈ స్థలం ఏ ఒక్కరి సోత్తు కాదని, ఏ పార్టీ సొంతం కాదని మొదటి నుండి మావోయిస్టులు భూస్వాముల నుండి దీనిని తీసుకుని పేదలకు పంచాలని లక్ష్యంతో పనిచేశారని అన్నారు. ఏ ఒక్క పార్టీ చేసిందని చెప్పుకోవడం కాదని, దీనిలో పసర గ్రామస్తులందరూ భాగస్వాము లేనని అన్నారు. గ్రామంలో నిజమైన పేదలందరికీ ఈ భూమి ఇల్లు, ఇళ్ల స్థలాలు ప్రభుత్వం కేటాయించాలని అన్నారు. త్వరలోనే అన్ని సమస్యల పరిష్కార మార్గం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు ధారావతు దేవా నాయక్, మహబూబాద్ టిడిపి పార్లమెంట్ క్రియాశీల సభ్యులు నర్రా శివప్రసాద్, గోవిందరావుపేట మండలం అధ్యక్షులు జంపాల సత్యనారాయణ, గుడిసెవాసులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో మరణించిన

ఐటిడిఏ ఉద్యోగికి రూ.5 లక్షలు చెల్లించాలి

బీఎస్పీ జిల్లా అధ్యక్షులు నరేష్ కుమార్

బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు అన్న మోహన్ కుమార్

ములుగు, మే 11, ప్రభాతవార్త :
గోవిందరావుపేట మండలంలోని పసరా గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన అలీం కుటుంబానికి రూ. 50 లక్షలు నష్ట పరిహారం చెల్లించాలని, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని బీఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షులు శనిగరపు నరేష్, ఉపాధ్యక్షులు అన్న మోహన్ కుమార్‌లు డిమాండ్ చేశారు. మృతుడు గత 20 ఏళ్లుగా ఐటిడిఏ ఏటూరునాగారంలో ఎలక్ట్రీషియన్‌గా విధులు నిర్వహిస్తున్నాడని, దురదృష్ట వశాత్తు జీపు ప్రమాదంలో మరణించడాని వారు ఆవేదన చెందారు. అలాగే తీవ్రంగా గాయపడిన శ్రీనివాస్ కు రూ. 25 లక్షలు ఆర్థిక సహాయం అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



### విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే సీతక్క



ఏటూర్‌నాగారం, మే 11, ప్రభాతవార్త:
స్థానిక జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం వెలువడిన పదవతరగతి ఫలితాలలో 10 కి 10 జీపీఏ మార్కులు సాధించిన రొయ్యూర్ గ్రామానివి చెందిన పెెడిక లవణీత్ కుమార్‌ను గురువారం ములుగు ఎమ్మెల్యే సీతక్క అభినందించి శాలువాతో సన్మానించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ కృషి, పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షులు చిటమట రఘు, ఎంపిటీసీ గుడ్ల శ్రీలత,దేవేందర్, ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కొండగొర్ల పోశయ్య, అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, ఉప సర్పంచ్ కర్ల అరుణ, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, టౌన్ యూత్ అధ్యక్షులు బండారు లక్కీ సరికొప్పుల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### నూతన కాంప్లెక్స్ భవనానికి భూమి పూజ

ఓఎస్‌డితో కలిసి పూజలు చేసిన ములుగు సిఐ

ములుగు, మే 11, ప్రభాతవార్త :
నూతన హంగులతో ఆధునిక సమాజానికి తగువిధంగా ప్రజల యొక్క అవసరాలను బట్టి ప్రభుత ్వం నూతన పోలీస్ స్టేషన్‌లను నిర్మించడం జరుగుతుందని ములుగు ఓఎస్డి అశోక్ కుమార్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రలో నూతన పోలీస్‌సే ్టషన్ నిర్మాణం తుది దశకు చేరుకున్నందున జిల్లా ఎస్పీ మరియు ఉన్నతాధికారుల ఆలోచనలతో ప్రస్తుతం పోలీస్ స్టేషన్ ఉన్న స్థలంలో 8 షెట్ర్‌ తో నిర్మాణానికి గురువారం స్థానిక సిఐ మేకల రంజిత్ కుమార్ తో కలిసి ఓఎస్‌డి అశోక్ కుమార్ భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ తో పాటు ములుగు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

### చిన్నారులను ఆశీర్వదించిన దొంతి




నర్సంపేట, మే 11, ప్రభాతవార్త
నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు కాకతీయనగర్‌కు చెందిన గుండు అనూష– రాజు దంపతుల కుమార్తె గుండు శ్రావ్య, శ్రీనిధిల నూతన వస్త్రలంకరణ వేడుకలకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఎపిసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ బత్తిని రాజేందర్, నర్సంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సందీప్, 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నింటి కిరణ్‌కుమార్‌రెడ్డి, నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### టెన్త్‌లో సత్తాచాటిన గిరిజన విద్యార్థిని



చెన్నారావుపేట, మే 11, ప్రభాతవార్త
పది వార్షిక ఫలితాల్లో మండలానికి చెందిన గిరిజన విద్యార్థిని మరోసారి సత్తాచాటింది. మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన బోడ రజితభీమ్‌సింగ్ దంపతుల కూతురు శరధృతి పదో తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించినట్లు విద్యార్థిని తల్లిదండ్రులు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలోని గిరిజన విద్యార్థిని నర్సంపేటలోని విజడమ్ పాఠశాలలో చదివి ఉత్తమ ప్రతిభను చాటుకుంది. ఈ మేరకు పాఠశాల డైరెక్టర్ జావిద్ కరస్పాండెంట్, జహంగీర్, వైస్‌ప్రిన్సి పాల్ ప్రకాష్, అకాడమిక్ ఇంచార్జి రహిమోద్దీన్, బిఆర్‌ఎస్ మండల నాయకులు భూక్య లింగంనాయక్‌లు సంతోషం వ్యక్తం చేసి విద్యార్థిని అభినందించారు.



## మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను కలిసిన అధనపు డీపిఆర్ఓ

ఖమ్మం, మే 11, ప్రభాతవార్త:
జిల్లా పౌరసంబంధాల అధికారి ఖమ్మం వారి కార్యాలయంలో సహాయపౌర సంబంధాల అధికారిగా పనిచేస్తున్న వల్లోజి శ్రీనివాసరావు అధనపు పౌర సంబంధాల అధికారిగా పదోన్నతి పొందిన సందర్భంగా గురువారం రాష్ట్ర రవాణాశాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్‌ను మర్యాధపూర్వకంగా కలిశారు.

# దుమ్ముగూడెంలో గాలిదుమారం

**-చిన్నబండిరేవు గ్రామసమీపంలో భద్రాచలం - చర్ల ప్రధాన రహదారిపై నేలకొరిగిన భారీవృక్షం**

**-రెండు గంటల పాటు రాకపోకలకు అంతరాయం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
దుమ్ముగూడెం మండలంలో గురువారం సాయంత్రం అకస్మాత్తుగా వచ్చిన గాలి దుమారానికి చిన్నబండిరేవు పర్ణశాల గ్రామాల మధ్య భద్రాచలం - చర్ల ప్రధాన రహదారిపై భారీ వర్షం నేలకొరిగింది. దీంతో ప్రధాన





రహదారిపై సుమారు 2 గంటల పాటు రాకపోకలు నిలిచిపోయాయి. అకస్మాత్తుగా వీచిన గాలి వర్షాల వలన పర్ణశాల, సీతానగరం, బండిరేవు తదితర గ్రామాలలో పలు రేకుల షెడ్‌లు నిలిచిపోయాయి. ప్రధాన రహదారిపై పడిన వృక్షాన్ని స్ధానికుల సహాయంతో తొలగించడంతో తిరిగి రాకపోకలు కొనసాగాయి.

## గిరిజనేతరులకు భూముల క్రయ విక్రయాలు నిలుపుదల చేయాలి

**-ఆదివాసీ సంక్షేమ పరిషత్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని నడికుడి గ్రామశివారులో ఉన్న కాళీమాత గుడి ప్రాంగణం వద్ద కొంతమంది గిరిజనేతరుల క్రయకు గురవుతున్న భూములపై అధికారులు చర్యలు చేపట్టాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర డిమాండ్ చేశారు. గిరిజనేతరులు క్రయం చేసిన భూముల వద్ద గురువారం ఏఎస్‌పీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ ఏజెన్సీలోని చట్టాలకు విరుద్ధంగా భూములు క్రయవిక్రయాలు జరుగుతున్నాయని, దీనిపై దుమ్ముగూడెం మండల రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాకరాంబాబు, కుర్సం మోహన్, సోంది శ్రీను, జగిడి రమేష్, వీరబాబు, నారాయణ, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
మండల పరిధిలోని గంగోలు గ్రామానికి చెందిన కుశిని విమలాకర్ (42)అనే వ్యక్తి బుధవారం రాత్రి జరిగిన టూ విలర్ ప్రమాదంలో మృతిచెందాడు. మృతుని భార్య దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో గురువారం ఇచ్చిన ఫిర్యాదులోని వివరాలు ఇలా ఉన్నాయి. తన భర్త విమలాకర్ ద్విచక్రవాహనంపై వెనుక కూర్చోగా కొడుకు వినయ్ ద్విచక్ర వాహనాన్ని నడుపుతూ దుమ్ముగూడెం మండలం ఆంధ్రకేసరి నగర్ గ్రామసమీపంలో పెట్రోల్ బంక్ వద్దకు పెట్రోల్ కోసమని వెళ్తుండగా ఆంధ్రకేసరి నగర్ గ్రామశివారులోని మూలమలుపు వద్ద మోటారు సైకిల్ అదుపు తప్పి కింద పడిపోగా రోడ్డు పక్కనే ఉన్న మైలు రాయిని ఢీ కొట్టగా వెనుకాల కూర్చున్న తన భర్త విమలాకర్‌కు తీవ్ర రక్తగాయాలు అవ్వగా చికిత్స నిమిత్తం భద్రాచలం తీసుకెళ్ళగా మృతిచెందాడని ఫిర్యాదులో పేర్కొంది. కేవలం తన కుమారుడు టూ విలర్‌ను నిర్లక్ష్యంగా నడపడం వల్లనే ఈ ప్రమాదం సంబవించిందని మృతుడి భార్య ఫిర్యాదులో పేర్కొంది. దీంతో దుమ్ముగూడెం ఎస్సై రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## లయన్స్ క్లబ్ భద్రాచలం ద్వారా ఆర్ధిక సహాయం

భద్రాచలంఅర్భన్, ప్రభాతవార్త:



భద్రాచలంలోని రాజుపేట కాలనీలో నివాసముంటున్న పాపారావు, రమాదేవి దంపతులకు ఆదివారం వారి ఇంట్లో గ్యాస్‌లీక్ అయ్యి అగ్ని ప్రమాదం సంభవించింది. ఇద్దరిని మోహనరావు హాస్పిటల్ ఐసీయూలో ఉంచి ట్రీట్మెంట్ ఇస్తున్నారు. చాలా నిరుపేదలైన ఈ దంపతులు లయన్స్ క్లబ్‌ను సహాయం అభ్యర్ధించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు, రెడ్ క్రాస్ సభ్యులు స్పందించి రూ. 46వేలు ఆర్థిక సహాయాన్ని దంపతులకు ఆదివారం హాస్పిటల్‌లో అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు వేగి సూర్యనారాయణ, శివశంకర్ నాయుడు, జి.శంకర్‌రావు, భూపతిరావు, పూర్ణచందర్‌రావు, పి.దేశప్ప, బి.వెంకటరెడ్డి, బి.రంగారెడ్డి, బి.శ్రీనివాసరెడ్డి, సిద్ధా రెడ్డి, బి.కృష్ణయ్య, ఎల్ఐసీ సత్యనారాయణ, సీహెచ్.రామలింగేశ్వరరావు, జక్కం ప్రసాద్, డి.జానకిరామ్, బి.కృష్ణయ్య, ఏ.నరసింహచారి, కె.వెంకట్‌రెడ్డి, పి.వాసు, ఎస్.శ్రీనివాస్, డాక్టర్ చావా లక్ష్మినారాయణ, వై.వెంకటేష్, గోపినాధ్‌రెడ్డి, బి.రామకృష్ణ తదితరులు వారివంతు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ.. పేదలకు సహాయం చేయడంలో లయన్స్ క్లబ్ ముందు ఉంటుందని తెలియజేశారు.

## సాయి మందిరంలో మాగంటి సూర్యం జ్ఞాపకార్ధంగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:



భద్రాచలం జూనియర్ కళాశాల సెంటర్‌లో ఉన్న శ్రీ సాయిబాబా వారి మందిరంలో గురువారం బాబా వారికి అభిషేకం, అర్చనలు చేశారు. స్వర్ణ ఆభరణాలు ధరింపజేసి హారతి కార్యక్రమం జరిగిందని ఆలయ అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి తెలిపారు. శ్రీ సాయిబాబా ఆలయ మాజీ అధ్యక్షులు లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల మాజీ చైర్మన్ మాగంటి సూర్యం జ్ఞాపకార్ధంగా వారి కుటుంబ సభ్యులు గురువారం సందర్భంగా వేసవికాలం వలన ఆలయానికి విచ్చేసిన భక్తులకు చల్లని మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా నెల్లిపాకబంజర్ వాస్తవ్యులు విశ్వరూపచారి, సత్యగౌరీచంద్రల కుమారుడు మల్లెం ధన్విత్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం నిమిత్తం రూ.18వేల విరాళాన్ని అందించినట్లు అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బూత్ లెవెలలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలి

**-రాజకీయ పార్టీల నాయకులకు సూచించిన ఆర్డీవో రత్నకళ్యాణి**

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం 3 గంటల సమయానికి ఆర్డీవో రత్నకళ్యాణి ఆధ్వర్యంలో భద్రాచలం రాజకీయ పార్టీ నాయకులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ .. ఒకే కుటుంబంలో 6 ఓటర్ల కన్నా ఎక్కువ ఉంటే 8ఏ ఫారం ద్వారా మార్చుట కొరకు, పాత పోలింగ్ బూత్‌ల స్థానంలో కొత్త పోలింగ్ బూత్‌ల ఏర్పాటు గురించి చర్చించారు. నియోజకవర్గ స్థాయిలో బూత్ లెవెల్ ఏజెంట్స్ నియామకం చేసి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్ని రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

పాల్వంచ టౌన్, మే 11 - ప్రభాతవార్త:
పాల్వంచ మండలం కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి ఆలయంలో గురువారం అమ్మవారికి 108 సువర్ణ పుష్పార్చనను వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్ధప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు మహిపతి రామలింగం, ధర్మకర్తలు చింతా నాగరాజు, గంధం వెగళరావులు పాల్గొన్నారు. ఈ నెల 18వ తేదీన ఆలయంలో రుద్రహోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో తెలిపారు. పూర్తి వివరాలకు 9866923261, 6303408458 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.



# ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## - రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ పేర్కొన్నారు. గురువారం ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్ భాస్కర్ కాజీపేట దర్గాలోని రైల్వేగేట్ వద్ద ట్రాఫిక్‌ను పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కాజీపేట రైల్వే గేట్ వద్ద ట్రాఫిక్‌తో ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి తగిన ప్రతిపాదనలు రూపొందించాలని అన్నారు. ఆర్‌ఓబి ద్వారా ప్రజల ఇండ్లు ఎవరు నష్టపోకుండా తగిన ప్రతిపాదనలు ఉండాలని అన్నారు. యేళ్లా తరబడి ఇక్కడ నివాసం ఉంటున్న నిరుపేద ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి కేసిఆర్ నిరుపేదల పక్షపాతిఅ ని తెలుపుతూ ఈ నెల 30తేది వరకు జీవో నెంబర్ 58 ద్వారా ఇళ్ల పట్టాలకు దరఖాస్తు చేసుకునేఉ వెలుసుబాటు కల్పించారని తెలిపారు. అర్హులైన నిరుపేదలందరు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పట్టాల కొరకు దళారులు ఎవరికీ డబ్బులు ఇవ్వకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్ రాజ్‌యాదవ్, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, డీఆరోవ్వ వాసుచంద్ర, ఎంఆర్వో కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# నిరుపేదల ఆరోగ్యానికి అండగా ముఖ్యమంత్రి కేసిఆర్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



నిరుపేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా నిరుపేదల ఆర్థికంగా ఆదుకోవాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసిఆర్ సీఎం సహాయనిధి ద్వారా అనారోగ్యంతో బాదపడుతు చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులు పడుతున్నా వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామన్నారు. అనారోగ్యంతో బాదపడుతున్న నిరుపేదలు స్థానిక నాయకుల ద్వారా మా దృష్టికి తీసుకువస్తే వారికి అండగా ఉంటామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నియోజకవర్గానికి 5 చెక్కులు తీసుకొని రాలేదని ఇప్పుడు కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో డివిజన్‌కి కొన్ని వందల చెక్కులు పంపిణి చేస్తున్నామని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులను కాపాడేందుకు ప్రభుత్వం సీఎంఆర్‌ఎఫ్ నుంచి చికిత్స కోఎసం ఆర్థిక సాయం అందజేస్తుందని ప్రమాధవవాత్తు గాయపడిన వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లోను చికిత్స చేయించుకునేందుకు ప్రబుత్వం సహకరిస్తోంది. పార్టీలకు అతీతంగా ప్రభుత్వం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేస్తుందన్నారు. దాదాపు 35మంది లబ్ధిదారులకు 29,19,300 రూపాయల విలువ గల చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బిఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్యను అందిస్తున్న బిఆర్‌ఎస్ ప్రభుత్వం: చీఫ్‌విప్

ప్రభాతవార్తప్రతిధి- హన్మకొండ:

ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్యను అందుతుందని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. గురువారం హన్మకొండ వడ్లపెల్లిలోని పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరం అడ్మిషన్ల యొక్క కళాశాల గోడ పత్రికను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.బత్తిని చంద్రమౌళి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్‌విప్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్కయం వినయ్‌భాస్కర్ పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం చీఫ్‌విప్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలకు విద్యార్థులు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి ప్రభుత్వ కళాశాలలోనే చేరాలని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్యను బిఆర్‌ఎస్ ప్రభుత్వం అందుతుందని పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పింగిళి ప్రభుత్వ కళాశాలలను కార్పొరేట్ కళాశాలగా తీర్చిదిద్ది, నిపుణులైన అధ్యాపకులచే బోధించడం జరుగుతుందని, పింగిళి కళాశాలలోనే కాకుండవా ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు అన్ని రకాల మౌళిక వసతులు కల్పిస్తున్నామన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.సుహాసిని, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా.రామకృష్ణారెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డా.పార్వతి, అడీషనల్ కంట్రోలర్ డా.రేణుక, శిరీష, కళాశాల లైబ్రరి ఇంచార్జి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఖబడ్డార్ రేవంత్‌రెడ్డి... మాట జాగ్రత్త

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



ఖబడ్డార్ రేవంత్‌రెడ్డి, నోరు, మాట జాగ్రత్త అని అందరినీ గౌరవించే వారు యాదవులని అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి వరంగల్ జిల్లా గిరబోయిన రాజయ్య యాదవ్ అన్నారు. యాదవుల జోలికొస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌పై రేవంత్‌రెడ్డి వాఖ్యలను ఖండిస్తూ కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్ నివాసంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండ పిసకడం అంటూ మా జాతిని అవమానిస్తున్నావని, పెండ పిసకడం అనడం మా కుల వృత్తిని అవమానించడమే అన్నారు. మా మంత్రిని, మా జాతిని కించపరిచేలా మాట్లాడిన రేవంత్‌రెడ్డి ఖబడర్దార్ అని సూచించారు. వెంటనే యాదవ కులస్తులకు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సంగంరెడ్డి సుదర్‌రాజ్‌యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ వరంగల్ జిల్లాఅధ్యక్షులు ఆశలపల్లి సర్పంచ్ కిశోర్‌యాదవ్, జనగాం జిల్లా అధ్యక్షులు సిద్ధిరాజ్‌యాదవ్, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లావుల కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి అవకాశాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

## -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్

రాయపర్తి, మే 11, ప్రభాతవార్త

యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కాంగ్రెస్ పార్టీతోఎనే సాధ్యమవుతాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఎక్కువ ఉన్నందున ఏఐసిసి అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ హైదరాబాద్ యూత్ సంఘర్షణ సభలో యువతకు భరోసా కల్పిస్తూ హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ చేయడం జరిగిందని ఇట్టి యూత్ డిక్లరేషన్ మండలంలోని యువతి యువకులకు మద్దతు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోతు హామ్యానాయక్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సరికొండ కృష్ణారెడ్డి, కమల్‌సింగ్, మహేందర్‌రెడ్డి, నరసింహా, బైరి వెంకటరాజ్యం, రాయపర్తి గ్రామ శాఖ అధ్యక్షులు మచ్చ రమేష్, గటికల్ గ్రామ శాఖ అద్యక్షులు నరసింహా, రామ్మూర్తి దేవేందర్, సోడెపు శ్రీనివాస్, కుంట రాజు, బిక్షపతి, రాము, మునవత్ వెంకట్‌రెడ్డి, ఎండి మైసు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పెట్రోల్ బంకులో పనిచేస్తున్న కార్మికులకు తిరిగి పనిలోకి తీసుకోవాలి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తూ పెట్రోల్ బంకులో పనిచేస్తున్న కార్మికులను అక్రమంగా తొలగించిన కార్మికులను తిరిగి పనిలోకి తీసుకోవాలని, డా.బాబాసాహెచ్ అంబేద్కర్ విగ్రహానికి కార్మికులు నిరసనగా వినతిపత్రం అందించారు. విశ్వేశ్వర సర్వీస్ స్టేషన్ హిందుస్థాన్ పెట్రోలియం లస్కర్ బజార్ హనుమకొండలోని పెట్రోల్‌బంక్‌లో గత 30 సంవత్సరాల పైబడి పనిచేస్తున్న కార్మికులను ముందస్తు సమాచారం ఇవ్వకుండా అకస్మాత్తుగా 5, రోజుల క్రితం కార్మికులను పని నుండి తొలగించడంతో తిరిగి పనిలోకి తీసుకోవాలని సిఐటియుకు తొలగించిన కార్మికుల ఆధ్వర్యంలో 11 గంటలకు హనుమకొండలోని అంబేద్కర్ సెంటర్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి తొలగించిన కార్మికుల్ని తిరిగి పనిలోకి తీసుకోవాలని సిఐటియు, కార్మికులచే వినతి పత్రం అందజేసి నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం సిఐటియు హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి, పెట్రోల్‌బంక్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మంద వ్యాస నారాయణ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి పెట్రోల్ బంకులో పనిచేస్తున్న కార్మికులను యాజమాన్యం వారు ముందస్తు సమాచారం ఇవ్వకుండా లీజు పేరు మీద అక్రమంగా 20మంది కార్మికులను పని నుండి తొలగించడం అన్యాయమని గత ఐదు రోజుల నుండి కార్మికులను తిరిగి పనిలోకి తీసుకోవాలని నిరసన కార్యక్రమాలు చేస్తున్న తీసుకొని పోగా బయటి నుండి కొత్త వ్యక్తులను తీసుకొని వచ్చి కార్మికులను పోటీగా యాజమాన్యం కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ యాజమాన్యం వారు చర్చలకు రాకపోవడం ఇప్పటికైనా సంబంధిత లేబర్ అధికారులు హిందుస్థాన్ పెట్రోలియం అధికారులు స్పందించాలని లేకుంటే ఈ పోరాటాలు మరింత వికృతం చేస్తామని వారు హెచ్చరించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి మంద యాకనారాయణ, కే.కొమురయ్య, బుర్ర గోవర్ధన్, కే.దయానంద్, కే.శ్రీనివాస్, బి.సతీషన, వెంకటేశ్వర్లు, ఎండి.. మోహిన్, ఎం.వెంకటేషన, ఎం.రమ, టి.విజయ, దొడ్డిపాక భద్రయ్య, రచన, రేవంత్, రంజిత్, విజయలక్ష్మి, సరళ, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

**- మనుబోతుల గడ్డ గ్రామంలో నూతన గోదానికి భూమిపూజ**

**- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**



**ఖానాపురం, మే 11, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో రైతన్నల సంక్షేమమే ద్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఖానాపురం ఆధ్వర్యంలో మనుబోతుల గడ్డ గ్రామంలో నూతన గోదాం నిర్మాణం భూమి పూజ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యేతో పాటు ఓడీసీఎంఎస్ చైర్మన్ టీఎస్ మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ రామస్వామినాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యాసంగి ధాన్యం అధిక దిగుబడులు వచ్చిన ందుకు రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. మనుబోతుల గడ్డ గ్రామంలో నూతన గోదాం నిర్మాణంకు 29.5 రూపాయలతో నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా పీపీసీ బుద రావుపేట ఆయినపల్లి కొత్తూరు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవినేని వేణుకృష్ణ, వైస్ చైర్మన్ అంజనేయులు, డైరెక్టర్స్ వేములపల్లి సునీత, నీలం సాంబయ్య, ఆబోతు అశోక్, మేకల కుమారస్వామి, బుద్ధ తిరుపతి, సొంటి లక్ష్మయ్య, జాడి అచ్యుతం, అన్నంనేని రవీందర్‌రావు, రైతుబందు మండల కోఆర్డినేటర్ కుంచారపు వెంకటరెడ్డి, బొప్పిడి పూర్ణ, రామసహాయం ఉమారాణి ఉపేందర్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఖానాపురం బోడ భారతి, ఎంపిటిసి ఎస్కే మస్తాన్, మండల కోఆప్షన్ నెంబర్, సర్పంచ్‌లు వల్లెపు సోమయ్య, కాసు ప్రవీణ్, బూస రమ, అశోక్, మహాలక్ష్మి, వెంకటనర్సయ్య, శ్రీనివాస్, ఏవో ఖానాపూర్ సంధ్య, రాజకుమారి, ఏఈవోలు అన్ని గ్రామాల కోఆర్డినేటర్లు అన్ని గ్రామాల రైతు కోఆర్డినేటర్లు సంఘ సభ్యులు రైతులు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# వడగండ్ల వానతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**దుగ్గొండి, మే 11, ప్రభాతవార్త**

వడగండ్ల వానతో పంటలు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో నర్సంపేట వరంగల్ ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలకు తడిసిన మొక్కలు, వరి ధాన్యంను ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. పాలకులు మాయమాటలు చెప్పి అధికారంలోకి రాగానే రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడులు రాక రైతులు ఆత్మచేసుకుంటున్నా పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, నాయకులు వేముల ఇంద్రదేవ్, చెన్నూరి కిరణ్‌రెడ్డి, హింగ్యె రామారావు, మాదాసి సాంబయయ్య, దంజ్యానాయక్, సర్పంచ్ పెండ్యాల మమత రాజు, హింగోలి రాజేశ్వరరావు, వెండి సక్కుబాయి, ఆవుల నర్సింహారెడ్డి, రత్నాకర్‌రెడ్డి, లోనె శ్రీనివాస్, ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, యార రవి, రేవూరి వెంకటరెడ్డి, మాటేటి రవి, గిన్నెస్వామి, పుప్పాల కృష్ణా, రవి వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ విద్యార్థినికి ఎమ్మెల్యే సహాయం



**చెన్నారావుపేట, మే 11, ప్రభాతవార్త**

ప్రమాధవశాత్తు గాయపడ్డ బాదితులకు ఎమ్మెల్యే తనవంతు సహకారం అందించారు. ఎంసెట్ ఎంట్రెన్స్ పరీక్షకు హాజరయ్యేందుకు ఉదయమే ద్విచక్ర వాహనం నుండి వెళుతుందన్నారు. ఇదే క్రమంలో నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారి జల్లి గ్రామ సమీపంలో ప్రమావశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని గాయపడిందన్నారు. అదే సమయంలో నెక్కొండ వైపు వెళుతున్న నర్సంపేట ఎమ్మెల్యే ప్రమాదాన్ని గమనించి అక్కడే ఆగిపోయారు. వారిని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ప్రమాదంలో గాయపడిన అన్నా చెల్లెల్లను వెంటనే నర్సంపేటలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరళించి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

## ఆయిల్‌ఫామ్ పంటలతో అధిక దిగుబడులు




**దుగ్గొండి, మే 11, ప్రభాతవార్త**

ఆయిల్‌ఫామ్ పంటలతో అధికదిగుబడులు వస్తాయని హార్టికల్చర్ అధికారి జ్యోతి అన్నారు. మండలంలోని లక్ష్మిపురం రైతు వేదికలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్‌ఫామ్ పంటలపై గురువారం రైతులకు అవగాహన సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలన్నారు. ఆయిల్ ఫామ్ పంటలలో కలుపు నివారణ చర్యల గురించి చీడ పీడల నివారణ గురించి రైతులకు వివరించారు. మొక్క నాటినప్పటి నుండి 40 సంవత్సరాల వరకు ఆదాయాన్ని ఇస్తుందన్నారు. మూడు సంవత్సరాల వరకు అంతర పంటలు తీయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాండవుల సురేందర్, కంపెని మేనేజర్ నారాయణ, ఫీల్డ్ ఆఫీసర్ జీవణ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## నూతన భవన నిర్మాణ భూమి పూజలు



**నర్సంపేట, మే 11, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణ యందు ఎనిమిది వార్డు నెహ్రూనగర్ కాలనీ సమీపంలో నెహ్రూనగర్ పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులు ముత్యాల వీరస్వామి ఆధ్వర్యంలో సంఘ నూతన భవన నిర్మాణ నిమిత్తం 186 గజాల స్థలంలో భూమి పూజ నిర్వహించగా ముఖ్య అతిథిఇగా స్థానిక కౌన్సిలర్ గందె రజిత చంద్రమౌళి, పురుషుల పొదుపు సంఘం సమితి అధ్యక్షులు ఎండి సాదిక్‌పాషా పాల్గొనగా వేద పండితులు వాస్తు బ్రహ్మాచారి భూమి వాస్తు పూర్తి పరిమిత వాస్తు నిర్మాణంలో కొలతలు నిర్మించగా భవన నిర్మాణ సూధతారి మేస్త్రీ అనంతగిరి రవి బాధ్యత స్వీకరించగా భూమి పూజలు నిర్వహించారు. ఇందు కలుశ పూజలో టెంకాయ పసుపు కుంకుమ పూజలో అందరి నామ గోత్రాల పూజలు పూర్తి స్థాయిలో నిర్వహించగా సంఘ పాలకవర్గ ఆనందోత్సవాలతో పూజలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ముత్యాల వీరస్వామి, ఉపాధ్యక్షులు అడుప రాజేశ్వర్, పాలకవర్గం బండారు సంతోష్, కాజీపేట కృష్ణమూర్తి, ముత్యం సూరయ్య, బండారి రాజు, ముత్యం రంజిత్, బండాదరి శివ, దూలం సాంబయ్య, ఎదురబోఎయిన శోభన్, జూలూరి నరేష్, ఇతర సంఘాల అధ్యక్షులు యాదగిరిత రమేష్, శ్రీనివాస్, సంఘ గణకులు వల్లాజీ మోహన్, సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన దంపతులకు తహసీల్దార్ ఆశీర్వాదం



**చెన్నారావుపేట, మే 11, ప్రభాతవార్త**

మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో నూతన దంపతులను తహసీల్దార్ బన్సీలాల్ ఆశీర్వదించారు. గ్రామానికి చెందిన వీఆర్ఏ పొనకంటి సారంగం సౌభాగ్య దంపతుల కుమారుడు వంశీ శ్రీనివక వివాహ వేడుకలు గురువారం జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న తహసీల్దార్ నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో డిప్యూటి తహసీల్దార్ మదుసూదన్, ఆర్ఐ స్వామి, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు వీఆర్ఏలు పాల్గొన్నారు.

## తాపిమేస్త్రీ సంఘం నూతన కమిటి ఎన్నిక

**చెన్నారావుపేట, మే 11, ప్రభాతవార్త**

తాపిమేస్త్రీ సంఘం నూతన గ్రామ కమిటిని సభ్యులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తెప్ప రమేష్ ఉపాధ్యక్షులుగా ఎదురబోయిన వీరస్వామి, ప్రధాన కార్యదర్శిగా బండి శ్రీను, సహాయ కార్యదర్శిగా చెట్టబోయిన విజేందర్, కోశాధికారిగా చెట్టబోయిన శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆ సంఘం మండల కమిటి అధ్యక్షుడు బండి ఉపేందర్ కోశాధికారి వీరేంద్రనాద్‌లు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు.

# వివిధ అంశాలపై శ్యాం కళాజాత బృందం ప్రజలకు అవగాహన

కన్నాయిగూడెం, ప్రభాతవార్త :

కన్నాయిగూడెం మండలంలో శ్యాం కళా జాత బృందం ఆధ్వర్యంలో వివిధ అంశాలపై వారం రోజుల పాటు అవగాహన కల్పించనున్నారు. ఈ సందర్భంగా మొదటి రోజు దేవాదుల గ్రామపంచాయతీ పరిధిలో శ్యాం కళాయాత్ర మొదటి రోజున మండల ప్రజలకు ఓటు వినియోగం, పరిసరాల పరిశుభ్రత, మండల అభివృద్ధి, కుటుంబ దాంపత్య జీవితం గురించి శ్యాం కళాయాత్ర కొనసాగింది. బృందానికి అంగన్‌శాడీ టీచర్ అనిత, ఆయా కాంతమ్మ స్వాగతం పలికారు. సర్పంచ్ ఉమమహేశ్వరి, ఉపసర్పంచ్ సతీష్, ఆశావర్కర్ వెంకటలక్ష్మి, గ్రామపెద్దలతో కలిసి పోరిక శ్యామల నాయక్, 10 మంది కళాకారులతో ర్యాలీగా గ్రామంలో తిరిగారు. ఓటు సైతాన్ గురించి మూఢనమ్మకాల గురించి భార్యాభర్తల అనుబంధాల గురించి వివరిస్తూ సేవాభాగంగా అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి గ్రామంలో అన్ని కులాలు ప్రజలు బాగుండాల పార్టీల ప్రమేయం లేకుండా



సేవ చేసే నాయకులను ఎన్నికోవాలని మండల ప్రజలకు సూచించారు. అదేవిధంగా ముప్పనపల్లి గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ సిదరి మౌనిక, ఉపసర్పంచ్ రాంబాబు, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, ఆయా రోషన్, బీ.ముప్పనపల్లి ప్రజలందరితో కలిసి గ్రామంలో స్వచ్ఛభారతం గురించి ప్రతి వ్యక్తి, వ్యక్తిగత శుభ్రత పాటించాలని ఆరోగ్యమే మహాభాగ్యం శుభ్రత ఉంటేనే జీవితం బాగుంటుందని శ్యాం కళాజాతా బృందంతో ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే మూఢ నమ్మకాల నమ్మొద్దని బాల్యవివాహాలు చేసుకోవద్దని, కిషోర బాలికల గుర్తించి అంగన్‌వాడీ చిరుధాన్యాల గురించి అవగాహన కల్పించారు. అలాగే పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ మైనిక, చింతగూడెం గ్రామపంచాయతీలో అంగన్‌వాడీ టీచర్ సుజాత, గ్రామసర్పంచ్ దుర్గంలక్ష్మి మాట్లాడుతూ .. స్వచ్ఛభారతం గురించి అందరికి మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కళాజాత బృందం ద్వారా గ్రామస్తులకు వివరించారు. అదేవిధంగా సింగారం గ్రామపంచాయతీ ఆకుల పద్మ, అంగన్‌వాడీ టీచర్, ఆయా సమ్మక్క, ఆశా వర్కర్ జ్యోతిరాణితో కలిసి వాడవాడల్లో తిరిగి పరిసరాల, వ్యక్తి గత పరిశుభ్రతల గురించి జాగ్రత్తలు తీసుకోవాలని శ్యాం అందరికి హితవు పలికారు. గ్రామసర్పంచ్ సిద్దబోయిన సాగర్ ప్రోగ్రాంను ప్రారంభించారు. ఈ శ్యాం కళాజాత బృందంలో కళాకారులు బోధనంద వనమాల, బొమ్మకంటి అర్జున్, అనుముల రంజిత్, బొచ్చు అరుణ్, దండపాక రాజేందర్, శ్రీధర్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలో కొనసాగలేనని సీనియర్లతో చెప్పాను

### -మత్స్య సహకార సంఘం చైర్మన్ పులుగుజ్జు వెంకన్న

గోవిందరావుపేట ప్రభాతవార్త:

ఆరోగ్య కారణాల రీత్యా ఆరు నెలల క్రితమే పార్టీలో కొనసాగలేనని సీపీఎం పార్టీ సీనియర్ నాయకులతో చెప్పడం జరిగిందని మత్స్య సహకార సంఘం లక్నవరం చైర్మన్ పులుగుజ్జు వెంకన్న అన్నారు. గురువారం మండలంలోని పసర గ్రామంలో పలువురు మత్స్య సహకార సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. తను పార్టీలో కొనసాగలేనని ఆరు నెలల క్రితం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అంబాల పోషకాలు సమక్షంలో వివరించడం జరిగిందన్నారు. బుధవారం సిపిఐఎం పార్టీకి వెంకన్నకు సంబంధం లేదని పార్టీ మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి సేట్మెంట్ ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. సుమారు 20 సంవత్సరాల పైబడి పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసి ఏనాడు పార్టీ సిద్ధాంతాన్ని గాని, క్రమశిక్షణను గాని ఉల్లంఘించలేదని అన్నారు. అనారోగ్యం బారిన పడితే సానుభూతి మాటలతో పట్టించుకోని మీరు ఈనాడు ఈ విధంగా మాట్లాడడం సమంజసం కాదన్నారు. ఇప్పటికే నేను ఎక్కడ పార్టీ పేరు వినియోగించుకోవడం లేదని, సొంతంగా నా పనులు నేను చేసుకుంటున్నాను. నావల్ల పార్టీకి ఎలాంటి నష్టం వాటిల్లినా నేను పూర్తి బాధ్యత వహిస్తానని చెబుతున్నానని తెలిపారు. అలాంటప్పుడు నాపై పత్రికా ప్రకటన చేయడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. పార్టీ ద్వారానే క్రమశిక్షణను నేర్చుకున్న, నేను ప్రస్తుతం పార్టీలో పనిచేయకున్నా పార్టీపై కానీ, నాయకులపై కానీ ఏనాడు కామెంట్ చేయలేదని అన్నారు. అలాంటిది ఈనాడు మండల



నాయకులు నాపై ప్రకటన చేయడం బాధాకరమని అన్నారు. 20 సంవత్సరాలు పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన నాకు మీరిచ్చిన స్టేట్మెంట్ ఒక బహుమానంగా భావిస్తున్నానని అన్నారు. ఇప్పటికైనా నా వల్ల పార్టీకి చెడ్డ పేరు వచ్చిన నష్టం వాటిల్లిన నాయకులు నన్నే నేరుగా సంప్రదించవచ్చని అన్నారు. కమ్యూనిజం భావజాలంతో ఉన్న నేను ఇప్పటివరకు ఏ రాజకీయ పార్టీలో చేరలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మధ్య కార్మిక సహకార సంఘం సభ్యులు నరేష్, సతీష్ పాల్గొన్నారు.

## ప్రచారమే తప్ప ప్రారంభం కానీ పోడుభూముల పట్టాలు

### -సీపీఐ ములుగు జిల్లా సమితి

ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త :

ఏటూరునాగారం మండలంలోని కొమురంభీం నగర్ (జీడీవాగు) ఆదివాసీలతో కురుసం లింగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథులుగా సీపీఐ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి జంపాల రవీందర్‌లు పాల్గొని మాట్లాడుతూ .. 2005 అటవీ హక్కుల చట్టం రాకముందు నుండే ఈ ప్రాంతంలో పోడు వ్యవసాయం చేసుకుంటూ అనేక పర్యాయాలు అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్ళారని, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకువచ్చారని, అరెస్టులు కూడా జరిగి జైలుకు కూడా వెళ్ళారని, ఆ సందర్భాలలో జరిగిన సర్వేలలో సాగులో ఉన్న భూమిని తగ్గించి, కావాలని రిజెక్ట్ చేసి ఇబ్బందులకు గురి చేశారన్నారు. అయినా ఆదివాసీ గిరిజనులు అక్కడే ఉంటూ పోడుభూములలో సాగులోనే ఉంటున్నారన్నారు. అయినా ఇవ్వాల, రేపు అంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రచారమే తప్ప ప్రారంభం కానీ పోడుభూముల పట్టాలు అందుకే ప్రభుత్వం ఏ మాత్రం బేషజాలకు పోకుండా శాటిలైట్ సర్వే కాకుండా సాగులో ఉన్న ప్రతి ఇంచు భూమికి కూడా పట్టాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ ఏటూరునాగారం మండల కార్యదర్శి నాసర్, గిరిజన సంఘం నాయకులు పొదెం ఉంగయ్య, ఇరుప క్రిష్ణ, పొదెం రాంబాబు, కురుసం లింగయ్య, ఇరుప మల్లమ్మ, మడకం పాపారావు, ఇరుప రమేష్, ఇరుప లక్ష్మి, కుర్సం సుశీల, ముడెం రాజు, పథం లక్ష్మయ్య, ఇరుప క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల డబ్బులు వెంటనే చెల్లించాలి

ములుగు, మే 11, ప్రభాతవార్త :



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గత ఏడాది చేసిన పనికి కూలీలకు డబ్బులు రాలేదని వాటిని వెంటనే చల్లించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు. మండలంలోని పత్తిపల్లి గ్రామ పరిధిలోని చింతల పల్లిలో ఉపాధి హామీ కూలీలను గురువారం కలిసి వారి యొక్క పని వివరాలు, హాజరు, డబ్బుల చెల్లింపుల గురించి మేట్ వర్మను అడిగి తెలుసుకున్నారు. కూలీలు మాట్లాడుతూ గత సంవత్సరంలో చేసిన పనులకు ఇంకా డబ్బులు రాలేదని ఎండాకాలంలో అనేక రకాలుగా ఇబ్బంది పడుతూ పనిచేసినా ఇంకా డబ్బులు చెల్లించలేదని వారు గోవింద్ నాయక్‌తో ఆవేదన చెందారు. అనంతరం గోవింద్ నాయక్ ఏపిఓ కు చరవాణిలో సమాచారం తెలిపి డబ్బులు రాక వారు అనేక రకాలుగా ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. కూలీలతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసే దిశగా ప్రయత్నాలు చేస్తుందని, ఈ పథకాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గోవింద్ నాయక్ కూలీలకు అరటి పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ తోపాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భూక్య మురళి, ముత్త కొమురయ్య, ఎనగందుల మొగిలి, ముత్త సంపత్, మామిడాల కోమల్ రెడ్డి, గుంటి రవి, జితెందర్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## పేదింటి ఆణిముత్యం ..

### - ఉన్నత చదువులకు చేయూతకై ఎదురుచూపులు

ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త :



తెలంగాణలో వెలువడినటువంటి 10వ తరగతి పరీక్ష ఫలితాలలో ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలో రోహిర్ గ్రామంలో ఓ బేడిక లవనీత్ కుమార్ నిరుపేద కుటుంబంలో జన్మించిన విద్యార్థి. ఈయన 10వ తరగతి ఫలితాల్లో 10/10జీపీపీ మార్కులు సాధించి తన సత్తా చాటుకున్నాడు. తాను ఏటూరునాగారం జడ్పీఎస్ఎస్ పాఠశాల టాపర్‌గా నిలిచాడు. లవనీత్‌కుమార్‌కు తండ్రి లేడు (మరణించారు). అమ్మ కూలికి వెళుతూ తను ఎంతగానో కష్టపడి చదివించింది. నాకు ఇంకా ఉన్నత చదువులు చదువుకోవాలని ఉంది .. కానీ మాకు ఆర్థిక స్తోమత లేదు .. దాతలు ఎవరైనా ఉంటే స్పందించి ఆదుకుంటే ఉన్నత చదువు చదువుతానని కోరుకుంటున్నాడు. తాను చదివిన పాఠశాలకే కాకుండా తన జిల్లాకు .. తన గ్రామానికి మంచి పేరు తేవాలన్నదే తన లక్ష్యం అని విద్యార్థి అవనీత్‌కుమార్ తెలిపారు. పేద కుటుంబంలో పుట్టి, ప్రభుత్వ పాఠశాలలో చదివి పాఠశాలలో ఇష్టపడి చదివి ఈ రోజు ఏటూరునాగారం జడ్పీఎస్ఎస్ టాపర్‌గా నిలిచిన బాలుడికి సేవా సంస్థలు, దాతలు ముందుకు వచ్చి ఉన్నత చదువులకు చేయూతనివ్వాలని తల్లి పద్మ ప్రభాతవార్త వేదికగా విజ్ఞప్తి చేస్తున్నారు.

## నిలువ, మార్కెటింగ్‌లకు గోడౌన్ ఉపయోగపడుతుంది

### - తెలంగాణ ర్త్రాష నాబార్డ్ జనరల్ మేనేజర్ ఉషారాణి



గోవిందరావుపేట ప్రభాతవార్త:

గిరిజన రైతులు మా తోటలలో కాసిన మామిడికాయలు నిలువ చేసుకొనుటకు, మార్కెటింగ్ సౌకర్యానికి గిడ్డంగి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలంగాణ రాష్ట్ర నాబార్డ్ జనరల్ మేనేజర్ ఉషారాణి అన్నారు. గురువారం మండలంలోని ఫ్రూట్ ఫారం గ్రామంలో వన సమాఖ్య స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో అభివృద్ధి చెందుతున్న మా తోటలను సందర్శించి 24 లక్షల నాబార్డ్ నిధులతో నిర్మించిన గిడ్డంగిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ.. వన సమాఖ్య, నాబార్డు నిధుల ద్వారా అభివృద్ధి చెందుతున్న మా తోటలను చూసి సంతోషించామని అన్నారు. క్రాపు దిగుబడి కాయ సైజు అద్భుతంగా ఉన్నాయని, మామిడికాయలను నిలువ చేసుకునేందకు, మార్కెటింగ్ చేసుకునేందుకు నాబార్డు నిధులతో ప్రారంభించిన గోడౌన్ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ వరంగల్, ములుగు డిడి ఏములు చంద్రశేఖర్, రవి, సర్పంచ్ వీసం సమ్మయ్య, మా తోట సంస్థ సీఈఓ శ్రీనివాసులు, అధ్యక్షులు తాటి హనుమంతరావు, కోఆర్డినేటర్ రమేష్, ఫీల్డ్ స్టాఫ్ గణేష్‌లతోపాటు మాతోటల రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త :

ఏటూరునాగారం మండలంలోని రాంనగర్ (కోయగూడ ఎల్లాపూర్) గ్రామంలో ఓడీసీఎంఎస్సీ ధాన్యం కొనుగోలు సెంటర్‌ను గురువారం రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతు మండల కో.ఆర్డినేటర్ గార ఆనంద్, సెంటర్ ఇంచార్జ్ చల్ల రమాదేవీ, రైతులు గార కొండయ్య, తోట నాగేశ్వరరావు, తోట మహేష్, గార మహేష్, గార శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## నిశ్శబ్దం మాటున వ్యూహం ఏమిటో ?

### చందూలాల్ తనయుడి పర్యటన
### బిఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉంటూనే
### వివాహాలు, చావుల కార్యక్రమాలకు హాజరు
### నియోజకవర్గంలోని కార్యకర్తలతో సంబంధాలు




**ములుగు, మే 11, ప్రభాతవార్త :**
ఒకప్పుడు ములుగు జిల్లాలో ఓ వెలుగు వెలిగిన మాజీ మంత్రి స్వర్గీయ అజ్మీర చందూలాల్ కుమారుడు డా. అజ్మీర ప్రహ్లాద్ బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూనే ములుగు నియోజకవర్గంలోని ప్రజలతో మాత్రం సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తునే ఉన్నారు. గత కొద్ది నెలలుగా ములుగు జిల్లాలోని మంగపేట, ఏటూరునాగారం, గోవిందరావుపేట, వెంకటాపూర్, ములుగు తదితర మండలాల్లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, చందూలాల్ అభిమానుల ఇండ్లలో జరిగే వివాహ వేడుకలకు హాజరవుతూ ప్రజలతో సంబంధాలు నెరపుతున్నారు. అలాగే వారి కుటుంబ సభ్యులు మరణిస్తే అంత్యక్రియలకు హాజరుకావడం, పరామర్శలు, సంతాపం వ్యక్తం చేయడం జరుగుతుంది. మంత్రి స్వర్గీయ అజ్మీర చందూలాల్ కు ములుగు ప్రాంతంలో ప్రజల్లో ఎనలేని అభిమానం కలిగిన కార్యకర్తలు ఉన్నారు. ఆయన మంత్రిగా ఉన్నప్పుడు ఆయన అనారోగ్యం దృష్ట్యా పార్టీ కార్యక్రమాల్లో చందూలాల్ తోపాటు ప్రహ్లాద్ కూడా చురుకుగా హాజరయ్యేవారు. ఆయన పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించిన బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ప్రహ్లాద్‌కు ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కట్టబెట్టింది. అనంతరం అసెంబ్లీ ఎన్నికలు రావడంతో చందూలాల్ బిఆర్ఎస్ పార్టీ నుండి మరోసారి టికెట్ పొంది బరిలో నిలిచారు. అయితే ములుగు అసెంబ్లీ స్థానం పరిధిలో ఆదివాసీ గిరిజనులు ఎక్కువగా ఉండటం, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్కకు ప్రజలు ఓటు వేసి గెలిపించడంతో చందూలాల్ ఓటమి పాలయ్యాడు. అప్పటి నుండి అటూ చందూలాల్, ఇటు ఆయన కుమారుడు ప్రహ్లాద్ పార్టీ కార్యక్రమాల్లో స్తబ్దంగా నిలిచారు.

ఈ నేపథ్యంలో ములుగు ప్రాంతంలో ఒక వెలుగు వెలిగి, నిత్యం ప్రజలతో సంబంధాలు కొనసాగించి, ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి అభివృది చెందిన మంత్రి చందూలాల్ ఓటమితో కుంగిపోయారు. ఎట్టకేలకు అనారోగ్యంతో ఆయన కరోనా కాలంలో మృతి చెందారు. ఇక అప్పటి నుండి డా. ప్రహ్లాద్ ఏ కారణాల చేతనో కాని బిఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉంటున్నారు. బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం సైతం అతడిని ఎలాంటి పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించపోవడంతో డా. ప్రహ్లాద్ బిఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉంటూనే తమ క్యాడర్‌తో సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ తనను దూరంగా పెట్టినప్పటికీ ఏనాడు పార్టీని విమర్శించడం కాని, పార్టీని విడిచిపెట్టడం కాని చేయకుండా నియోజకవర్గ ప్రజలతో సంబంధాలు కొనసాగుతుండటం వెనుక ఉన్న వ్యూహం ఏమిటో అనేది ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

## మావోయిస్టుల గుట్టు రట్టు

(మొదటి పేజీ తరువాయి..)
ఈనెల 10న సాయంత్రం 5 గంటల సమయంలో కాటారం పోలీసులు మహాదేవ్‌పూర్ రోడ్డు కాటారం ఫారెస్ట్ చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా కరీంనగర్‌కు చెందిన అబ్దుల్ అజీజ్, ఒక బ్లాక్ కలర్ స్కార్పియో నెంబర్ బిడబ్ల్యూ94పి4855 గల వాహనంలో నలుగురు వ్యక్తులతో పాటు భారీ మొత్తంలో డబ్బు అనుమానస్పదంగా వస్తువులు కనిపించాయి. ఆ వస్తువులను తనిఖీ చేయగా సాంసంగ్ ట్యాబ్, జిలెటిన్ స్టిక్స్, డిటోనేటర్లు, కార్డెక్స్ వైర్, వైట్ టవల్స్ కనబడగా వెంటనే వాహనంతో నలుగురు వ్యక్తులను కాటారం పోలీస్‌స్టేసన్‌కు తరలించి ఇద్దరు పంచుల సమక్షంలో విచారణ నిర్వహించారు. కరీంనగర్‌కు చెందిన అబ్దుల్ అజీజ్, హుజురాబాద్ మండలం మామిడిగడ్డ వాడకు చెందిన మహమ్మద్ అబ్దుల్ రజాక్, చత్తీస్‌గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా భూపాలపట్నం తాలుకా చందూరుకు చెందిన జనగామ రాఘవ్, వేస్ట్ బెంగాల్‌కు చెందిన కౌసర్ అలీ అనుమానస్పదంగా కనబడటంతో విచారణ జరిపారు.

**బీడీ లీవ్స్ కాంట్రాక్ట్‌గా మొదలు...**
కరీంనగర్‌కు చెందిన అబ్దుల్ అజీజ్ 1981లో బతుకుదెరుకు కోసం సౌదికి వెళ్లి అక్కడ ఒక కంపనీలో గుమస్తాగా పనిచేసి 1989లో ఇండియాకు వచ్చి 1990లో లారీ కొనుక్కొని ట్రాన్స్‌పోర్ట్ పనిచేసి తిరిగి 1996లో మళ్లి సౌదికి అక్కడ కుబేర హోటల్‌లో మేనేజర్‌గా చేరాడు. 1998లో ఇండియాకు తిరిగి వచ్చి 2001 నుండి 2006, 2006 నుండి 2011 వరకు హుజురాబాద్ మండలం మావిళ్లవాడ ఎంపిటిసిగా పనిచేసిన క్రమంలో 2009లో పెద్దపల్లికి చెందిన ఆజాద్ అలీ అనునతని ద్వారా చత్తీస్‌గడ్‌లోని భూపాలపట్నం ప్రాంతంలో బీడీ లీవ్స్ వ్యాపారం చేశాడు. ఈ క్రమంలో ఆత్రం నారాయణ అనే వ్యక్తి ద్వారా వర్గీస్, భాస్కర్, దిలీప్ ఉంగ, వెల్లాల్ అను నిషేదిత మావోయిస్టు పార్టీకి చెందిన నాయకులతో పరిచయం ఏర్పడింది. 2014 నుండి ప్రతి ఏటా మావోయిస్టు నాయకులకు కలుస్తూ వారికి కావలసిన వస్తువులను ఆత్రం నారాయణ ద్వారా అజీజ్ మరో యూనిట్ గుమస్తా అయిన మారుపాక రామయ్య ద్వారా సమకూర్చుతున్నాడు. 2022లో అజీజ్, రవూఫ్ పేరు మీద కాంట్రాక్ట్ తీసుకోని వ్యాపారం చేస్తున్నారు. ఈ సమయంలో నిషేదిత వర్గీస్, భాస్కర్, దిలీప్ ఉంగ, వెల్లాల్‌లకు 13 లక్షలను ఇచ్చాడు. ఎప్పటిలాగే యధావిధిగా 2023 సంవత్సరానికి ఫిబ్రవరి నెలలో ఆత్రం నారాయణ పిలుపు మేరకు మారుపాక రామయ్యను నక్సలైట్లను కలవటానికి పంపించటం జరిగింది. రామయ్య అక్కడ నక్సలైట్లకు కావలసిన వస్తువులు అప్పగించగా వారు రామయ్యతో ఈ సారి అజీజ్‌కు మూడు బీడీ లీవ్స్ యూనిట్స్ ఉన్నందున అధిక మొత్తంలో పార్టీ ఫండ్ కావాలని తెలిపారు. మావోయిస్టులకు కావల్సిన మెడిసిన్స్, సిరప్, వాచెస్ ఇతర వస్తువుల లిస్ట్ వారు రామయ్యకు ఇవ్వటం జరిగింది. అజీజ్ వారికి ఇవ్వటానికి తమ కుటుంబ సభ్యుల ద్వారా కరీంనగర్‌లోని వస్తువులను సమకూర్చుకొని తన కంపనీకి చెందిన వ్యక్తులతో హవాల ద్వారా డబ్బులను తెప్పించుకొని ఇంటి వద్దనే పెట్టుకున్నాడు.

**తనిఖీలో బయట పడ్డ వైనం...**
అజీజ్ ఇంటి వద్ద ఉంచిన డబ్బులను ఈనెల 10న తన కొడుకు ద్వారా కాటారం తీసుకొని వచ్చి ఇవ్వవలసిందిగా చెప్పగా అజీజ్ కొడుకు తన స్నేహితులతో కలసి సాయంత్రం నాలుగు గంటల సమయంలో కొయ్యూరు, కాటారం మధ్యలో గల గంగారం క్రాస్ రోడ్డు వద్ద 76 లక్షల 57 వేలను మావోయిస్టులకు చేరాల్సిన డబ్బులు, కాటారం వచ్చి బొప్పారం క్రాస్ రోడ్ దగ్గర మావోయిస్టులకు సంబందించిన వ్యక్తుల ద్వారా మందుగుండు సామాగ్రిని తీసుకోవటం జరిగింది. వాటిని తీసుకొని మహాదేవ్‌పూర్ మీదుగా చత్తీస్‌గడ్ వెళుతున్నారు. ఈ క్రమంలో మహాదేవ్‌పూర్ రోడ్డు కాటారం ఫారెస్ట్ చెక్ పోస్టు వద్ద తనిఖీ చేపట్టగా వారిని పట్టుకోవటం జరిగిందని వెల్లడించారు. నలుగురు మావోయిస్టులకు సహకరిస్తున్న వారి నుండి 76,57, 000 నగదు, సాంసంగ్ 5జి టాబ్, మెడిసిన్స్, సిరప్ బాటిల్స్, కాసీయే వాచెస్, న్యూట్రిషన్ పౌడర్, జిలెటిన్ స్టిక్స్, డిటోనేటర్స్, కార్డెక్స్ వైర్, వైట్ లవల్స్, మొబైల్ ఫోన్స్, బ్లాక్ స్కార్పియేను స్వాధీనం చేసుకున్నామన్నారు. నలుగురిని అరెస్ట్ చేయగా మరో 8 మందిపై కేసు నమోదు చేయటం జరిగిందని వెల్లడించారు. మావోయిస్టులకు చెందిన నగదు, వస్తువులను చాకచక్యంగా పట్టుకోవటంలో సమర్థవంతంగా పనిచేసిన ఓఎస్‌డి అశోక్‌కుమార్, కాటారం డీఎస్పీజి రామ్మోహన్‌రెడ్డి, కాటారం సీఐ రంజిత్‌రావు, కాటారం ఎస్ఐ శ్రీనివాస్, మహాదేవ్‌పూర్ ఎస్ఐ రాజ్‌కుమార్, కాళేశ్వరం ఎస్ఐ లక్ష్మణ్‌రావు, కొయ్యూర్ ఎస్ఐ నరేష్, అడవి ముత్తారం ఎస్ఐ సుధాకర్‌లను ఎస్పీ సురేందర్‌రెడ్డి అభినందించారు.

## చిల్లర కాంటాల దందా

(మొదటి పేజీ తరువాయి..)
ప్రతిరోజు ఉదయం మార్కెట్ గేటు ముందు నిలబడి మా దుకాణం వద్దకు వస్తే తొందరగా కాంటాలు పెట్టి తొందరగా డబ్బులు ఇస్తామని రైతులను మభ్యపెట్టి వారిని నిండా ముంచెస్తున్నారు. రైతులు వాననకా, ఎండనకా కష్టించి పండించిన పంటను మార్కెట్‌కు తీసుకొచ్చి విక్రయిద్దామంటే మధ్యలోనే దళారులు ఎదురై రైతులను మోసం చేస్తున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే మహబూబాబాద్ జిల్లాకు నాలుగు వైపుల బయ్యారం వైపు, మరిపెడవైపు, కేసముద్రంవైపు, తొర్రూరు వైపు, కురవి వైపు విపరీతంగా యదేచ్ఛగా వ్యాపారం కొనసాగిస్తున్నారు. వారికి కనీసం లైసెన్స్ కూడా ఉండదు. దాంతో వారిని ఎవరు ఏం చేయలేరనే దీమాతో ఇష్టారీతిలో రైతుల సరుకులను కొంటూ సొమ్ముచేసుకుంటున్నారు. చిల్లర కాంటాల ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కూడా తగ్గుతుంది. ఒక క్వింటాకు 5,6కేజిల తేడా వస్తుందని కొంతమంది రైతులు ఆరోపిస్తున్నారు.

**-మార్కెట్ చైర్మన్ వివరణ:**



చిల్లర కాంటా దందా మా దృష్టికి రాలేదని వస్తే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. రైతులను మార్కెట్‌కు రానియకుండా మధ్యలో అడ్డుకుంటే వారిపై కేసులు పెట్టడానికి కూడా వెనుకాడబోమని స్పష్టంచేశారు. మార్కెట్ చుట్టూపక్కల చిల్లర వ్యాపారస్థులు కనబడితే వారిపై కూడా చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని నేరుగా మార్కెట్‌కు వచ్చి తమ సరకులను విక్రయించి మద్దతుధర పొందాలని సూచించారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలు సమన్వయంతో ముందుకు పోవాలి

### జూన్ మొదటి వారంలో కేటిఆర్ రాక
### పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు
### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్



**ములుగు, మే 11, ప్రభాతవార్త :**
బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు పోవాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ అన్నారు. జూన్ మొదటి వారంలో మంత్రి కేటీఆర్ పర్యటన కార్యక్రమం ఉంటుందని, పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఎంతటి వారైనా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎవరికి వారే ఎమ్మెల్యే అభ్యర్థులం అంటూ కార్యకర్తలను మభ్యపెడితే సహించేది లేదన్నారు. అనంతరం ఇటీవల పందికుంట గ్రామానికి చెందిన సూర సంజీవ రావు ప్రమాదవశాత్తు మరణించగా పార్టీ సభ్యత్వం కలిగి ఉండటంతో కుటుంబ సభ్యులకు పార్టీ ప్రమాద బీమా రూ. 2 లక్షలు చెక్కును పార్టీ నాయకులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, ములుగు మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, యువజన విభాగం ములుగు నియోజకవర్గ ఇంచార్జీ కోగిల మహేశ్, మండల యువజన విభాగం అధ్యక్షులు బైకాని సాగర్, తాడ్వాయి మండల పార్టీ అధ్యక్షులు దండుగుల మల్లయ్య, సీనియర్ నాయకులు పిన్నిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ముడతనపల్లి మోహన్, సానికొమ్ము ఆదిరెడ్డి, బైకానీ ఓదెలు, బల్గూరి నవీన్, గజ్జి నగేష్ మరియు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**వివాహ వేడుకలకు హాజరైన జడ్పీ చైర్మన్**
ములుగు మండల కేంద్రంలో జరిగిన వెంకటాపూర్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి సోదరుడి వివాహానికి ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, జడ్పీ వైస్ చైర్మన్ కుసుమ బడే నాగజ్యోతి, ములుగు మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్ కుమార్, నాయకులు మల్క రమేష్, వేల్పూరి సత్యనారాయణ, కోగిల మహేష్, వేల్పూరి సత్యనారాయణ రావు, విజయ రాం నాయక్, తండ రమేష్, సానికొమ్ము ఆదిరెడ్డి, మాడ్గుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ప్రజాప్రతినిధులు అధికారులు

**ప్రభాతవార్త-పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సిటి ప్లానర్ బానోతు వెంకన్ననాయక్ ఏకైక కుమార్తె వెన్నెల రాధకృష్ణనాయక్‌ల వివాహం వారి స్వగృహంలో ప్రజాప్రతినిదులు అధికారులు ఆతీయుల మధ్య వైభవంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ బల్దియా కమీషనర్ ఇంచార్జి పి.ప్రావీణ్య, పాల్గొని నూతన వసదూవరులను ఆశీర్వదించి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ధాస్యం వినయ్‌భాస్కర్, ఆరూరి రమేష్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, బల్దియా ఉన్నతాధికాకరులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## అభిమానంతో ఆదరిస్తున్న ప్రజలు కార్యకర్తలే నా కుటుంబం




ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 32, 33, 39 డివిజన్లలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో, స్థానిక కార్పొరేటర్లు ముష్కమల్ల అరుణ సుధాకర్, పల్లం పద్మ రవి, సిద్దం రాజు అధ్యక్షతన గురువారం కరిమాబాద్ వేదికగా ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ సీఎం కేసిఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పథకాలలో నిరుపేదలైన కార్యకర్తలకు మొదటి ప్రాధాన్యతను కల్పిస్తున్నామని రాష్ట్ర ప్రజలే కాకుండా దేశ ప్రజలు కూడా కేసిఆర్‌ను కోరుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాకా మొదటి సారి ఎన్నికల్లో 63 సీట్లు సాధించామని తరువాత జరిగి ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంలో 88 స్థానాలకు కైవలం చేసుకున్నామని అలాగే రానున్న ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులు కార్యకర్తల అభిమానులతో 100 స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా తూర్పు నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో భారి మెజారిటీని సాధించి కేసిఆర్‌కు మొట్టమొదటి స్థానంగా తూర్పు నియోజకవర్గాన్ని బహుమతి అందిస్తామని ఆయన తెలిపారు. ఎన్నడూ లేని విధంగా ప్రజలకు, కార్యకర్తలకు ప్రభుత్వ పథకాలైన డబుల్‌బెడ్‌రూమ్స్, గృహలక్ష్మి ద్వారా మూడు లక్షలు, దళితబంధు ఇతర పథకాలన్నీ పారదర్శకంగా ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. ఆనాడు తెలంగాణ తెచ్చుడో కేసిఆర్ సచ్చుడో అనే నినాదంతో కేసిఆర్, ఉద్యమకారులు, పోరాట పటిమను అందిపుచ్చుకొని వచ్చే ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటితో గెలిపించాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా నా ఊపిరి ఉన్నంత వరకు కేసిఆర్ నాయకత్వంలో ఓ సైనికుడిలా పని చేసి నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఇంతలా ప్రజలందరు మీ బిడ్డగా ఆదరిస్తున్న మీకు ధన్యవాదాతలు తెలిపారు. ఇందులో భాగంగా ఎమ్మెల్సీ బండ ప్రకాష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే నరేందర్ పని విషయంలో గొప్ప మేధావి అని ఈ ప్రాంత బిడ్డగా ఎంతో ఎదిరిగి ఈ ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిసలు కష్టపడుతున్న నరేందర్ వచ్చే 20 ఏండ్లు పాటు తూర్పు నియోజకవర్గానికి నాయకత్వం వహిస్తున్నారని ఉదయం నుండి నియోజకవర్గంలోనే తిరిగే నాయకుడు మీ నరేందర్ అన్నారు. 24గంటలు కష్టపడి పనిచేసే గొప్ప నాయకుడు నరేందర్ అని కొనియాడారు. గతంలో కార్పొరేటర్ నుండి మేయర్‌గా ఇప్పుడు ఎమ్మెల్యే ఒరుగల్లులో నరేందర్ పాత్ర చాలా కీలకమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పలు డివిజన్లలో ఆత్మీయ సమ్మేళనం
రాజకీయంగా పునర్జన్మ ప్రసాదించింది సీఎం కేసిఆర్
నేను బతికినా సచ్చిన కేసిఆర్ కోసం బిఆర్ఎస్ జెండా కోసమే
తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్సీ



## నూతన వధూవరులను ఆశీర్వదించిన గెల్లు శ్వేత

కమలాపూర్ ప్రభాతవార్త మే 11: మండల కేంద్రంలోని శంభునిపల్లి గ్రామానికి చెందిన పిడిశెట్టి రమ బాబు కుమార్తె సౌమ్యశ్రీ హరికృష్ణలు, అంబాల గ్రామానికి చెందిన కాల్వ స్వరూప సమ్మయ్య యాదవ్ కుమార్తె మాధవి శివకుమార్‌ల వివాహ వేడుకల్లో రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ సతీమణి గెల్లు శ్వేత పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పెండ్యాల రవిందర్ రెడ్డి, శంభునిపల్లి గ్రామ ఉపసర్పంచ్ కవిత కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు తంగెల్ల పల్లి తిరుపతి, మాజీ సర్పంచ్‌లు బొల్లం రాజిరెడ్డి, గోపాల్, బిఆర్ఎస్ నాయకులు బుచ్చిరెడ్డి, సత్యారావు, ఆవుల తిరుపతి, క్రాంతి, తూర్పాటి భూపతి రావు, సంతోష్, హరిష్, బోయిని చేరాలు యాదవ్, కిరణ యాదవ్, దూలం రమేష్, రాజు, ఎల్లస్వామి, ప్రభాకర్, బిఆర్ఎస్ నాయకులు పాక శ్రీనివాస్, పాల్గొన్నారు.



## మన ఊరు మన బడికి పైసలు రావు పనిచెయ్యలేం



ఎల్కతుర్తి ప్రభాతవార్త మే11: మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలోని మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా గోపాల్ పూర్, ధామెర, సూరారం తదితర గ్రామాల్లో ఈజీఎస్ పనులతో పాటు మన ఊరు మన బడికి నిధులు రావడం లేదని గ్రామ సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన కార్యక్రమాలు ఏదో ఒక విధంగా పనుల పూర్తిచేసినా పైసలు రాక పోయేసరికి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గోపాల్ పూర్ గ్రామంలో 12లక్షలతో బాత్రూంలు, కాంపౌండ్ వాల్స్, 15లక్షలతో మన ఊరు మన బడి కార్యక్రమంలో విద్యార్థులకు డైనింగ్ హాల్, 12లక్షలతో కట్టడాలు నిర్మించినా బిల్లులు రాక పోయేసరికి నానా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో బిల్లులు రాకుండా పోతూన్నామని వెంటనే స్పందించి సర్వే చేయించి నిధుల విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## కార్మికుని కోరిక తీరకుండానే
# మృతి చెందడం బాధాకరం

మామునూర్ ప్రభాతవార్త మే 11: ఆజాంజాహి మిల్ విశ్రాంత కార్మికుడు ఈగ శంకరయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. కార్మిక సహచరులు మృతిని పట్ల శ్రద్ధాంజలి ఘటించి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. మృతుడు శంకరయ్య కార్మికుల ఇండ్ల స్థలాల కోసంఎన్నో ఏండ్లుగా 2021లో ఆజాంజాహి మిల్లులోనే ఇండ్ల జస్థలాలు ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పుప్రకారం పోరాటాలు చేశాడని అన్నారు. జిల్లా యంత్రాంగం ప్రజాప్రతిధులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే తన కోరిక తీరకుండానే శంకరయ్య మృతి చెందడం బాధాకరం అన్నారు. రిటైర్‌మెంట్ అయ్యేవరకు ఆజాంజాహి మిల్లులో పని చేసి శేష జీవితంలో ఇల్లు కట్టుకోని ఉండడానికి ప్రభుత్వంతో పోరాటం చేసిన వారికి ప్రభుత్వం అధికారులు దయ చూపాలని కార్మికులకు ఇంటి స్థలాలు ఎక్కడో ఇవ్వకుండా సుప్రీం కోర్టు తీర్పుప్రకారం మిల్లు స్థలంలో ఇంటి స్థలాలు ఇచ్చి కార్మికుల మోహంలో సంతోషం నింపాలని వేడుకుంటున్నారు. 318 మంది కార్మికులకు ప్రతి ఒక్కరికి 200గజాల చొప్పున మిల్లు స్థలంలోనే ఇవ్వాలని కోరారు. శంకరయ్య సంతాప సభలో మిల్లు కార్మికులు సిఐటియు, ఆల్ మిల్ వర్కర్ యూనియన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సెల్ ఫోన్ పోయిందని కంగారు పడ్డారు

మిల్స్ కాలని ఇన్స్ పెక్టర్ ముష్క శ్రీనివాస్





వరంగల్ క్రైం ప్రభాతవార్త మే 11: అనుకోకుండా తమ సెల్‌ఫోన్‌ను పోగొట్టుకుని, దొంగిలించ బడిన భాదితులు తక్షణమే సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకున్న ముగ్గురికి వరంగల్ పోలీస్ కమిషనర్ ఎవి.రంగనాథ్ ఆదేశాల మేరకు మిల్స్ కాలని ఇన్స్ పెక్టర్ ముష్క శ్రీనివాస్ చేతుల మీదుగా 60వేల విలువ చేసే సెల్‌ఫోన్లను తిరిగి అప్పజెప్పడం జరిగింది. ఈ సంధర్బంగా సిఐ మాట్లాడుతూ నూతనంగా వినియోగంలోకి వచ్చిన టెలికాం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రవేశ పెట్టిన సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ వెబ్‌సైట్ (సి.ఈ.ఐ.ఆర్.) వెబ్‌సైట్ ఎంతగానో ఉపయోగ కరంగా ఉందని అన్నారు. మొబైల్ పోయిన వెంటనే సీఈఐఆర్ లాగిన్ అయి సంబందించిన వివరాలు నమోదు చేసుకుంటే తొందర్లోనే ఫోన్ ఎక్కడుందో కనిపెట్టొచ్చని ఈ సమస్యను అధిగమించేందుకు సెల్ఫోన్ పోయినా, దొంగతనానికి గురైనా వెతికి పట్టుకునేందుకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుంది. మొబైల్ వాడుతున్న ప్రతి ఒక్కరికీ సీఐఈఆర్ గురించి తెలిసేలా పోలీస్ స్టేషన్లో పరిధిలో, డివిజన్ పరిధిలో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బందిచే అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మొబైల్ పోయిన వెంటనే తమ పరిధిలోని పోలీసులకు సమాచారం అందించి సీఈఐఆర్ అప్లికేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఎంపిపి మేకల స్వప్న

ఎల్కతుర్తి ప్రభాతవార్త మే11: మండల కేంద్రంలోని చింతల పల్లి గ్రామంలో గురవారం కంటి వెలుగు కార్యక్రమంకు ఎంపిపి మేకల స్వప్న ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ ప్రవేశ పెట్టిన కంటి వెలుగు కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పేదప్రజల జీవితాల్లో వెలుగు నింపడానికి కలంటి వెలుగు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అవసరమైన ప్రతి ఒక్కరికీ అవసరం అయిన మందులు కళ్ల జోడ్లు శస్త్ర చికిత్స చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుడితాడి అనిత రాజు, ఎంపిటిసి బొంకూరి రజిత రవి, వైద్యాధికారి డా.అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త

# కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటాం

## -టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర



**స్టేషన్‌ఘన్‌పూర్, మే11 ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర అన్నారు. డివిజన్ కేంద్రానికి చెందిన కాంగ్రెస్‌పార్టీలో సభ్యత్వం తీసుకున్న కార్యకర్త గుండె కొమురయ్య ఇటీవల ప్రమాద వశాత్తు మృతిచెందారు. ఈమేరకు గురువారం ఇందిర డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మృతుడి భార్య గుండె ఎల్లమ్మకు రెండులక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును అందచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి పార్టీలో సభ్యత్వం తీసుకున్న ప్రతీ కార్యకర్తకు శక్తి యాప్ ద్వారా రెండులక్షల ప్రమాద బీమా చేయించడం జరిగిందన్నారు. అందులో భాగంగా మృతుడి కొమురయ్య కుటుంబానికి రెండులక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందచేశామని తెలిపారు. రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకునే బీఆర్ఎస్ ప్రభుత్వం మిల్లర్లతో కుమ్మక్కై ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను అరిగోసపెడుతుందని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలోనే రైతులకు, నిరుద్యోగులకు న్యాయం జరిగిందని తెలిపారు. సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి మన రాష్ట్రాన్ని మరో శ్రీలంక చేయడం ఖాయమన్నారు. తెలంగాణ ఇచ్చింది సోనియమ్మ అని రాష్ట్ర ప్రజలకు ఆమె రుణం తీర్చుకునే అవకావం వచినచందని ఇప్పటికైనా ప్రజలు మేలుకొని నియంత కేసీఆర్ దొరను తరిమికొట్టి కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించాలని ఆమె కోరారు. కార్యకర్తల శ్రేయస్సు కొరకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా పార్టీలో సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు రెండులక్షల భీమా చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఉపాధ్యక్షులు జగదీశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కోరుకొప్పుల మహేందర్, మహిళ మండల అధ్యక్షురాలు చింత జ్యోత్స్న, జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలపాక శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక వసంత్, మండల నాయకులు మార్క శ్రీనివాస్, సింగపురం వెంకటయ్య, నాగయ్య, నలిమెల ఏలియా, నియోజకవర్గ సోషల్‌మీడియా కన్వీనర్ రడపాక రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తను పరామర్శించిన మంత్రి



**ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :**
మండలంలోని పెద్దతండా(బి) గ్రామపంచాయతీ సర్పంచ్ జరుపుల మోజీ భర్త బాలునాయక్ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందిన అనంతరం ఇంటికి తిరిగి వచ్చిన విషయం తెలుసుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గురువారం బాలునాయక్‌ను పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా తాను ఆదుకుంటానని ఆయన అన్నారు. ఆయన వెంట ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి.మదార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, మండలపార్టీ అధ్యక్షుడు పి.నవీన్, ఎంపీటీసీ చత్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హాత్‌సే హాత్‌జోడో యాత్రను జయప్రదం చేయండి



**స్టేషన్‌ఘన్‌పూర్, మే11 ప్రభాతవార్త :**
డివిజన్‌కేంద్రంలోని బస్టాండ్ సమీపాన గల అంబేద్కర్ విగ్రహం వద్ద నేడు(శుక్రవారం) తన ఆధ్వర్యంలో చేపట్టబోయే హాత్‌సే హాత్ జోడో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీపీసీసీ కార్యదర్శి చేపూరి వినోద్ కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లి, పామునూరు, నమిలిగొండ గ్రామాలలో ఈ యాత్ర చేయడం జరుగుతుందని తెలిపారు. రాహుల్‌గాంధీ సందేశ యారత ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు క్షేత్రస్థాయిలో కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి చేపట్టబోయే ఈ యాత్రలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, గ్రామశాఖ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏలియా, దర్శనం, శ్యామ్, లోకవర్ధన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సోమన్నను దర్శించుకున్న కూకట్‌పల్లి కోర్టు జడ్జి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో గురువారం కూకట్‌పల్లి కోర్టు జడ్జి కె.రంజిత్‌రెడ్డి స్వామివారిని దర్శించుకుని అభిషేకం, ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి శేవస్త్రాలతో సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దుర్గామాతను దర్శించుకున్న బండ ప్రకాష్



**రఘునాథపల్లి, మే11 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన ఆలయాలైన శ్రీ విజయదుర్గామాత రేణుక ఎల్లమ్మ, ముత్యాలమ్మ, మైసమ్మ, పోచమ్మ పండుగల సందర్భంగా గురువారం తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండప్రకాష్ దుర్గామాత ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వపించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామప్రజలను సుఖశాంతులతో పాడిపంటలతో వర్ధిల్లేలా దీవిం చమని దుర్గామాత అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్ బండప్రకాష్‌కు పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పోకల శివకుమార్ దుర్గామాత ఆలయ అభివృద్ధికి నిధుల మంజూరు కోసం సహకరించాలని కోరగా దుర్గామాత అమ్మవారి ఆలయ అభివృద్ధి విషయంలో తప్పకుండా తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ, ఉత్సవ కమిటీ నిర్వాహకుడు బొల్లం మణికంఠ, ముదిరాజ్ మహాసభ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం, ముదిరాజ్ మహాసభ మండల యూత్ అధ్యక్షుడు పర్శరాములు, మొగిలి అంజనేయులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికోసం చేయూత



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
మహిళల ఆర్థికాభివృద్ధికోసం చేయూత అందిస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంత్రి దయాకర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని దేవరుప్పుల మండలంలోని కోలుకొండ గ్రామంలో రెండవ విడత ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్తికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో తోడ్పడుతుందని మహిళలకు సూచించారు. మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అనేక వినూత్న పథకాలతో అభివృద్ధి పథంలో మహిళలను రాణించేందుకు కుట్టుమిషన్‌తో సహా రుణాలు పొందే అవకాశం కల్పిస్తుందని సూచించారు. ఈ అవకాశాన్ని మహిళలు ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కొర్నాల రవి, మహిళలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేద వధువుకు పుస్తె,మట్టెలు అందచేత



**జనగామ టౌన్, మే11 ప్రభాతవార్త :**
జనగామ పట్టణంలోని సంజయ్‌నగర్‌లో నివాసం ఉంటున్న నిరుపేద పద్మశాలి కుటుంబానికి చెందిన కీ.శే.కొల్లూరు విజయ-రాములు కుమార్తె కొల్లూరు రేవతి పెళ్లి సందర్భంగా మానవతా ధృక్పథంతో సిద్ధార్థ టెక్స్‌టైల్స్ గట్టు సిద్దులు, గట్టు కృష్ణ రేవతికి పుస్తె, మట్టెలు అందచేశారు. రేవతికి ఎవరు లేనికారణంగా అక్కలదేవి రజనీ-ఓంకార్ దంపతులు కన్యాదానం చేస్తున్నారు. అదేవిధంగా పెళ్లికుమారుడికి నూతన వస్త్రాలను అక్కలదేవి సింహాద్రి అందచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలోజనగామ పోపా అధికార ప్రతినిధి పిట్టల సతీష్, మంచికట్లా రాజేష్, అక్కలదేవి ఓంకార్ రజని తదితరులు పాల్గొన్నారు.

# నూతన వదూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నెక్కొండ, మే 11, ప్రభాతవార్త
మండలంలోని బొల్లికొండ గ్రామానికి చెందిన తేజావత్ జానకి- సమ్మయ్యనాయక్ కుమారుడు క్రిష్ణనాయక్ రాధ వివాహానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరై వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, మాజీ వైస్ ఎంపిపి దొనికెల సారంగపాణి, మాజీ సర్పంచ్ బల్ల వెంకన్న, బిఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గడ్డం రమేష్, బిఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వంద శాతం కాన్పులు అయ్యేలా చేయాలి



దుగ్గొండి, మే 11, ప్రభాతవార్త
ప్రభుత్వ ఆసుపత్రిలో వంద శాతం కాన్పులు అయ్యేలా చేయాలని డిప్యూటి డీఎలండ్‌హెచ్‌వో డాక్టర్ ప్రకాష్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా గురువారం తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రిజిస్టర్లను పరిశీలించారు. న్యూట్రీషన్‌గదిని పరిశీలించారు. గర్భిణీ స్త్రీల నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు. అనంతరం శివాజీ నగర్ కంటివెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఎంత మందికి కంటి పరీక్షలు చేస్తున్నారు. ఎంత మందికి కళ్లజోళ్లు అందించారో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్‌రాజ్, హెచ్‌ఇవో సాంబయ్య, స్టాఫ్‌నర్సు సబితలు పాల్గొన్నారు.

## దేశాయిపల్లి గ్రామంలో నగర సంకీర్తన



దుగ్గొండి, మే 11, ప్రభాతవార్త
మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో హనుమాన్ భక్తులు నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం హనుమాన్ భక్తులు మాలాదారణ చేసి 41 రోజులు పూజలు చేస్తారు. హనుమాన్ భక్తులు శోభయాత్ర నిర్వహిస్తారు. గ్రామంలో విదులు తిరుగుతూ హనుమాన్ దేవాలయాలకు వెళ్లి పూజలు చేస్తారు. ఈ కార్యక్రమంలో మోర్తాల రాజు, లక్ష్మణ్, సతీష్, సుధాకర్, రాము, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన సతీష్ రెడ్డి

ములుగు, మే 11, ప్రభాతవార్త :
ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్ ఫంక్షన్ హాలులో జరిగిన వెంకటాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి సోదరుడి వివాహంతో పాటు మల్లంపల్లి గ్రామంలో గురువారం జరిగిన వివాహ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర రెనెవెబుల్ ఎనర్జీ డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రూ.46లక్షల గంజాయి పట్టివేత : ఎస్పీ శరత్‌చంద్ర ఫవార్

### వాహనాలు స్వాధీనం, ముగ్గురు అరెస్టు



నెల్లికుదురు, మే 11, ప్రభాతవార్త
ప్రభుత్వ నిషేదిత ఎండు గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న వారిని అదుపులోకి తీసుకుని 150 కేజిల,రూ.46లక్షల విలువైన గంజాయితోపాటు వాహనాలను స్వాధీనం చేసుకుని,ముగ్గుర్ని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర ఫవార్ తెలిపారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో డిఎస్పీ రమణబాబు, తొర్రూరు సిఐ సత్యనారాయణలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ...మండలంలోని వావిలాల శివారు బొటిమీది తండాకు చెందిన జాటోతు సునీల్ జల్సాలకు అలవాటు పడి త్వరగా డబ్బు సంపాదనే లక్ష్యంగా భద్రాచలం, సీలేరు ప్రాంతాల నుండి ఎండు గంజాయిని తక్కువరేటుకు తెచ్చి, హైద్రాబాద్‌లో ఎక్కువ రేటుకు విక్రయించే వాడు, ఈక్రమంలో 2019..20లో ఇతనిపై భద్రాచలం పోలీస్‌స్టేషన్లో కేస్నై జైలుకు వెళ్ళివచ్చాడు. ఐనప్పటి బుద్ధిమారని సదరు ఏ1 సునీల్ గత నెలలో సీలేరు నుండి గంజాయిని తీసుకొచ్చి తన వ్యవసాయ పోలం బొటిమీది తండా పరిసరాల్లో ఉంచాడు. గంజాయిని తరలించడానికి ఏ2 పూజారీ నరేష్, అమనగల్, ఏ3 గుగులోత్ వెంకటేష్ రెడ్డి బజార్, మహబాద్, ఏ4 చింతల అనీల్‌ల వాహనాలను ఏ2 సహాయంతో హైద్రాబాద్‌కు రూ.30 వేలకు కిరాయికి మాట్లాడుకుని ఈ నెల 10న మిట్ట మధ్యాహ్నం పోలీస్‌ల నిఘాలేని సమయంగా బావించి ఏ1 సునిల్ దాచి ఉంచిన గంజాయిని వాహనాల్లో తీసుకుని హైద్రాబాద్‌కు తరలిస్తున్నారనే సమాచారం మేరకు స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్,పోలీసులతో కలిసి మండలంలోని శ్రీరామగిరి క్రాస్‌రోడ్డు వద్ద వాహన తనిఖీ నిర్వహించగా నలుగురు పారిపోతుండగా పోలీసులు వెంబడించి పట్టుకొగా ముగ్గురు నిందితులు దొరుకగా, ఏ1 నిందితుడు అనీల్ పారిపోయాడన్నారు. ముగ్గురు నిందితులను అదపులోకి తీసుకుని తహశీల్దార్ సమక్షంలో పంచనామ నిర్వహించి 150కేజిల గంజాయితోపాటు 2 కార్లను స్వాధీనం చేసుకుని,అదుపులోకి తీసుకున్న ముగ్గుర్ని అరెస్టు చేసినట్లు తెలిపారు. బారి ఎత్తున గంజాని పట్టుకున్న ఎస్సై క్రాంతి కిరణ్‌తోపాటు పోలీసులను ఎస్పీ అభినందించారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

చొప్పదండి ప్రభాతవార్త:
పట్టణంలోని పదవ వార్డుకు చెందిన గజ్జెల రుక్కమ్మ హఠత్తుగా మృతి చెందగా వారు నిరుపేద కుటుంబం కావడంతో రామకృష్ణ సేవా సమితిని సంప్రదించగా అంతిమ సంస్కారాల కోసం ఆర్థిక సహయం అందించారు. ఈ మేరకు రామకృష్ణ సేవా సమితి అద్యక్షులు కొక్కుల కనుకయ్య ఐదువేల రూపాయల నగదును అంత్యక్రియాలకు రామకృష్ణ సేవా సమితి సత్సంగం వ్యవహారాల ఇంచార్జీ ఉడుత శంకరయ్య చేతులమీదుగా అందజేశారు. ఈసందర్బంగా మానవత్వానికి మారుపేరుగా నిలిచిన కొప్పుల కనుకయ్యను పలువురు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

పాలకుర్తి వార్త

## పోలీస్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం



జనగామ, మే11 ప్రభాతవార్త :
ప్రజలవద్దకు పోలీస్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వరంగల్ పోలీస్ చరిత్రలో తొలిసారిగా వరంగల్ పోలీస్ కమిషనర్ స్థాయి అధికారి మొదటిసారిగా జనగామ డీసీపీ కార్యాలయంలో పోలీస్ ప్రజావాణి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్ ఫిర్యాదు దారులనుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిశీలించిన అనంతరం సంబంధిత పోలీస్ అధికారులకు సమస్య పరిష్కారంకై పలుసూచనలు చేశారు. కార్యక్రమంలో వెస్ట్‌జోన్ డీసీపీ పి.సీతారాం, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, జనగామ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌తోపాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కంట్లో కారంచల్లి దాడిచేసిన వారిపై కేసునమోదు

స్టేషన్‌ఘన్‌పూర్, మే11 ప్రభాతవార్త :
డివిజన్ కేంద్రానికి చెందిన గట్టు కుమారస్వామి అనే వ్యక్తికి తన కుటుంబ సభ్యులైన గట్టు కృష్ణ, గట్టురమేష్, మూసిన విజయ, మూసిన శ్రీకాంత్, గట్టు వంశీ, గట్టు చంద్రకళ తమ భూవివాదం కోర్టులో కొనసాగుతుంది. ఈ మేరకు రాజీపడాలని కుమారస్వామిని అతని కుటుంబ సభ్యులు కోరినట్లు తెలిపారు. రాజీపడే విషయంలో కుమారస్వామి వినకపోవడంతో గురువారం అతని బంధువులు బాధితుని కంట్లో కారంచల్లి మూకుమ్మడిగా దాడికి పాల్పడినట్లు బాధితుడు కుమారస్వామి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ అల్లె రాఘవేందర్ ఆదేశానుసారం కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శ్రావణ్‌కుమార్ తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి అమ్మచారిటబుల్ ట్రస్టు అండ



ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :
మండలంలోని విస్నూర్ గ్రామంలో ఇటీవల బావిలో పడి మరణించిన కైతోజు సాయికుటుంబం కడు పేదరికంలో ఉన్నారని తెలుసుకుని మరణించిన వారి కుటుంబ సభ్యులను అమ్మ చారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు పరామర్శించారు. ఈసందర్భంగా వారి కుటుంబానికి దాతల సహకారంతో బియ్యం,నిత్యావసర వస్తువులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్, హరీష్, అబ్బోజు యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## జేపీఎస్‌లను బెదిరించటం సరికాదు

భూపాలపల్లిరూరల్, మే11, ప్రభాతవార్త



జూనియర్ పంచాయతి కార్యదర్శులను, ఔట్ సోర్సింగ్ పంచాయతి కార్యదర్శులను విధుల్లో చేరకుంటే ఉద్యోగాల నుండి తొలగిస్తామని ప్రభుత్వం బెదిరించటం నిజంగా దుర్మార్గమని టీపీసీసీ సభ్యుడు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. పట్టణంలోని ఎంపిడివో కార్యాలయం ముందు జేపీఎస్, ఓపీఎస్‌లు చేపట్టిన సమ్మె నేటితో 14వ రోజుకు చేరగా గండ్ర సత్యనారాయణరావు మద్దతు పలికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జీఎస్సార్ మాట్లాడుతూ సమ్మె చేస్తున్న వారి సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం వారిని బెదిరింపులకు గురి చేయటం పట్ల తీవ్రంగా ఖండించారు. సమ్మె చేస్తున్న వారు ఎటువంటి అధైర్యపడాల్సిన అవసరం లేదని, మీకు తెలంగాణ సమాజం అండగా ఉంటుందని పేర్కొన్నారు. బెదిరింపులకు గురి చేస్తే రానున్న రోజులలో తెలంగాణ ప్రభుత్వం తగు మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, నాయకులు పిప్పాల రాజేందర్, అంబాల శ్రీనివాస్, విజయ్, రమేష్, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


## జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

మొగుళ్లపల్లి, మే11, ప్రభాతవార్త

జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన డ్యాగ విజయ్, జంగా సుశాంత్ ఎంపికైనట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుండెల్లి రాజయ్య తెలిపారు. ఈనెల 25, 26, 27 తేదీలలో ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జరిగే జాతీయ స్థాయి క్రీడా పోటీలలో తెలంగాణ టీం తరపున పాల్గొనటం జరుగుతుందని వెల్లడించారు. ఎంపికైన క్రీడాకారులను నరహరి వెంకట్‌రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ ఆళ్ల గోపాల్‌రెడ్డిలు క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరహరి పద్మావెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఉషాదయాకర్

రాయపర్తి, మే 11, ప్రభాతవార్త



మండలంలోని కేశవపురం జాగ్యనాయక్‌తండా గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూక్య శంకర్ కూతురు శ్రావణి- శివశంకర్ మైలారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గూడెల్లి యాకయ్య కూతురు స్వప్న- భాస్కర్‌ల వివాహం గురువారం ఉప్పరపల్లి క్రాస్‌రోడ్డులో సత్యం గార్డెన్‌లో జరగగా వివాహ వేడుకలో ఎర్రబెల్లి దయాకకర్‌రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నరసింహనాయక్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, ఏలమంచి శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, సంకినేని ఏళ్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాటి కాపరుల ఆధ్వర్యంలో అన్నదానం, పండ్లు పంపిణీ

ఖమ్మం, మే 11, ప్రభాతవార్త:



వంశపారంపర్యంగా శవాలకు అంత్యక్రియలు నిర్వహిస్తూ జీవనంగడుపుతూ, సొంత ఇళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అర్హులైన కాటి కాపరులకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయించాలని కాటికాపరి జాంబవంతుడు సొసైటీ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి బాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఖమ్మం నగరంలోని త్రి టౌన్ ప్రాంతంలో ఉన్న కన్యకాపరమేశ్వరి ఆలయం ఎదురుగా భిక్షాటన చేసే వృద్ధులకు గురువారం అన్నదానం మరియు పండ్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో వైకుంఠ దామాలలో పనిచేస్తున్న కాటి కాపరులకు సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లలో ఉంటున్నామని, అద్దె ఇంటి ఓనర్లు శవాలకు అంత్యక్రియలు చేసే మాకు ఇళ్లు అద్దెకు ఇవ్వడం లేదని ఆరోపించారు. కరోనా సమయంలో కూడా అప్పటి మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు కరోనాతో మృతి చెందిన అనాథ శవాలకు ప్రాణాలకు తెగించి మరీ అంత్యక్రియలు నిర్వహించామని అన్నారు. ఆ సమయంలో కాటికాపరులు ఒకరో ఇద్దరు ప్రాణాలను సైతం కోల్పోవడంతో మరి కొందరు కరోనా మహమ్మారి బారిన పడ్డారని ఆవేధన వ్యక్తం చేశారు. ఆ శ్రమను గుర్తించి సీఎం కేసీఆర్, పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్, జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌లు మా మొర ఆలకించి డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్‌లు అర్హులైన కాటి కాపర్లకు డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంది వేణు, సైదులు, కాశయ్య, పడిశాల వీరస్వామి, జి.చుక్కయ్య, ఏపూరి తరుణ్‌లు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలి

**-సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా**

**ఐఎఫ్‌టియు డిమాండ్**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం 14 రోజులుగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా, భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టియు) మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎదుట ధర్నా సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి గోకినెపల్లి వెంకటేశ్వరరావు, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి జి.రామయ్య జిల్లా ఉపాధ్యక్షులు కొయ్యల శ్రీనివాస్ దీక్షా శిబిరాలను సందర్శించి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా జిల్లో కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, ఐఎఫ్‌టియు కార్యదర్శి జి.రామయ్య, ఐఎఫ్‌టీయు జిల్లా ఉపాధ్యక్షులు కొయ్యల శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమను రెగ్యులర్ చేయాలని 14 రోజులుగా సమ్మె చేస్తుంటే స్పందించకపోవడం ప్రభుత్వ నియంతృత్వ వైఖరిని తెలియజేస్తుందన్నారు. సమ్మెను పరిష్కారం చేయకుండా యూనియన్‌లు పెట్టొద్దని, విధుల్లో చేరకుంటే సీరియస్ పరిణామాలు ఉంటాయని బెదిరించడం సిగ్గుచేటన్నారు. ఈ అదిరింపులు, బెదిరింపులు ప్రభుత్వ బరితెగింపుకు నిదర్శన మన్నారు. వెంటనే జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేస్తూ జీవో విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నావ న్నారు. గ్రామాల్లో ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో జయప్రదం చేయడంలో పాత్ర ఎనలేనిదని, గ్రామపంచాయతీ కార్యదర్శులు, తమ న్యాయమైన డిమాండ్ల కోసం చేస్తున్న నిరవధిక సమ్మెలకు సంపూర్ణ సంఘీభావం తెలియజేస్తున్నామన్నారు. తమ డిమాండ్లు సాధించేవరకు ఉద్యమాన్ని కొనసాగించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు, పిలుపునిస్తున్నారు.

# అకాల వర్షాలతో ఆగమవుతున్న రైతన్నలు

**-గాలి వాన బీభత్సం చెట్లు విద్యుత్ స్తంభాలు విరిగి విద్యుత్ అంతరాయం**

పినపాక ప్రభాతవార్త:



ఎన్నడు లేని విధంగా ఈ ఏడాది ఏప్రిల్, మే నెలలలో కురుస్తున్న అకాల వర్షాలతో రైతన్నలు ఆగమాగం అవుతున్నారు. మండల పరిధిలో గురువారం కురిసిన గాలి వాన సృష్టించిన బీభత్సానికి కళ్ళల్లో ఉన్న మిర్చి ధాన్యం పూర్తిగా తడిసిపోయి కొన్ని చోట్ల పంట కొట్టుకొనిపోయింది. విపరీతంగా వీచిన గాలికి రోడ్ల వెంబడి చెట్లు విద్యుత్ స్తంభాలు విరిగి విద్యుత్‌కి అంతరాయం కలిగింది. కుటుంబమంతా కష్టపడి పనిచేసి పంట చేతికి వచ్చే సమయంలో కురుస్తున్న అకాల వర్షాలకు పండించిన పంటను కాపాడుకోలేక రైతులు నానా అవస్థలు పడుతున్నారు. మండల పరిధిలో ఎక్కువగా వరి, మిర్చి పంటను పండిస్తున్న రైతులు మొదటి పంట అప్పటి భారీ వర్షాలతో ఆలస్యంగా వేయడంతో రెండో పంట సైతం ఆలస్యంగా వేయటం వలన ఏప్రిల్‌లో పూర్తి కావాల్సిన పంట మే నెలలో పూర్తికాలేక పోవడంతో అకాల వర్షాలకు పంటలు మొత్తం కళ్ళల్లో నాని వరదలకు ధాన్యం, మిర్చి కొట్టుకొని పోయి తీవ్ర నష్టం వాటిల్లింది. మిర్చి పంటలకు తెగుళ్లు వచ్చి సగం పంట నష్టపోయినప్పటికీ మిగిలిన పంటను కాపాడుకోలేక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మార్కెట్‌లో మిర్చికి మంచి రేటు ఉన్నప్పటికీ అకాల వర్షంతో తడిసిన మిర్చి కొనడానికి వ్యాపారస్తులు ముందుకు రాకపోవడంతో చేసిన అప్పులు కూడా తీరక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మరో పక్క ధాన్యం పండించిన రైతులు గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు కళ్ళల్లో ఆరబెట్టుకోలేక అలాగని కాపాడుకోలేక తడిసిన ధాన్యానికి తక్కువ రేటుకి అమ్ముకోలేక ఎటో తెలియని పరిస్థితిలో కొట్టుమిటాడుతున్నారు. మొత్తం మీద ఈ సంవత్సరం కురుస్తున్న అకాల వర్షాలకు రైతులు పెట్టుబడి రాక మళ్లీ అప్పులు ఊబిలో కురుకొని పోవడం చూస్తే రైతుల పరిస్థితి ధైన్యంగా ఉంది. ఇలాంటి విపత్కర పరిస్థితులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అధికారులు రైతులు పండించిన, నష్టపోయిన పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన నష్టపరిహారాన్ని చెల్లించి తమను ఆదుకోవాలని రైతులు మొరపెట్టుకుంటున్నారు.



# మండలంలో అభివృద్ధి పనులకు రేగా శంకుస్థాపన





గుండాల, మే 11 ప్రభాతవార్త : మండలంలో బిఆర్‌యస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు గురువారం విస్తృతంగా పర్యటించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మండలంలోని శెట్టుపల్లి ప్రాంతానికి బిటిరోడ్డు నిర్మాణం పూర్తి చేసి ఆర్‌టిసి బస్సును ప్రారంభించారు. స్వయంగా టికెట్ తీసుకొని ఆర్‌టిసి బస్సులో ప్రయాణంచేసి ఈ ప్రాంత ప్రజల ఎన్నోయేళ్ళ కళను సాకారం చేసారు. ఈ ప్రాంతానికి బస్సు సౌకర్యం రావడంతో ఎంఎల్‌ఏ రేగా కాంతారావుకు డప్పువాయిద్యాలతో ప్రజలు ఘణస్వాగతం పలికారు. అనంతరం మటన్‌లంక వద్ద వంతెన నిర్మాణానానికి శంకుస్థాపన చేసారు. లింగగూడెం'-చింతలపాడు గ్రామాల మధ్య అలుగువాౖరెపై వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. సాయనపల్లి-దామరతోగు రహదారిలో రాళ్ళవాగుపై వంతెన నిర్మానానికి బ్రిడ్జి నిర్మానానికై శంకుస్థాపన చేసారు. చిన్న వెంకటాపురం-మల్లెలగుంపు మధ్య కిన్నెరసాని వాగుపై నిర్మిచనున్న బ్రిడ్జి నిర్మానానికై శంకుస్థాపన చేసారు. కొడవటంచ నుండి నడింగూడెంకు వెళ్ళే రహదారి పూర్తి కావడంతో రహదారిని ప్రారంభించారు. మోద్గులగూడెం వద్ద కిన్నెరసాని వాగుపై వంతెన పూర్తి కావడంతో ప్రారంభించారు. అనంతరం రైతువేదికలో ఏర్పాటు చేసిన సబలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ 81 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసారు. అనంతరం ఎంఎల్ఏ రోగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పధకాలు అందుతున్నాయని అన్నారు. మండలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి పనులు చేసిన ఘనత బిఆర్‌యస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పెండింగ్లఓ ఉన్న పనులు సత్వరమే పూర్తి చేయాలని సంబంధిత అధికార్లను ఆదేవించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముక్తి సత్యం, జడ్‌పిటిసి రామక్క, సర్పంచ్ కోరం సీతారాములు, తసీల్దఆర్ నాగదివ్య, ఎంపిడివో సత్యనారాయణ, ఎఈ మోతీలాల్, సిఐ రవీందర్, ఎస్ఐ రాజశేఖర్, భవానీశంకర్, తెల్లం భాస్కర్, మోకాళ్ళ వీరస్వామి, కల్తి లింగయ్య, అజ్జు, యూసఫ్, వట్టం ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శెట్టిపల్లికి ఆర్టీసీ బస్సు ప్రారంభం

- బస్సులో వెళ్లిన పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు - హామీ ఇచ్చాను.. అమలు చేశానన్న రేగా





ఇల్లెందు, ప్రభాతవార్త : మారుమూల ఏజెన్సీ గ్రామమైన గుండాల మండలంలోని శెట్టిపల్లికి గురువారం ఆర్టీసీ బస్సును ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రారంభించారు. ఇల్లెందు బస్టాండ్ నుంచి బస్సులో టిక్కెట్ తీసుకొని శెట్టిపల్లి గ్రామానికి వెళ్లారు. శెట్టిపల్లి గ్రామానికి కనీస రహదారి సౌకర్యం లేక పోవడం, గుట్టల మీద నుంచి ఆ గ్రామానికి వెళ్లానని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నెరవేర్చేందుకు ఆర్టీసీ బస్సును శెట్టిపల్లికి బస్సును ప్రారంభించినట్లు రేగా వెల్లడించారు. కొత్తగూడెం, మణుగూరు డిపోలకు చెందిన రెండు బస్సులలో ఇల్లెందు మీదుగా బస్సులోనే ప్రయాణించి వెళ్లారు. తన ప్రయాణంలో ఆర్టీసీ సేవలను కూడా పరిశీలన చేస్తున్నానని, ప్రయాణీకులు గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. మారుమూల ప్రాంతాలకు ఆర్టీసీ సేవలను విస్తృత పరుస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లెందు మున్సిపల్ వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా తదితరులు వెళ్లారు.

## విగ్రహాల ప్రతిష్ట వేడుకలో పాల్గొన్న నాయకులు



కామేపల్లి, మే 11 ప్రభాతవార్త : కామేపల్లి మండలం బాసిత్‌నగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్‌లు పాల్గొని గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామంలో ప్రతిష్ఠించిన గ్రామ దేవతలు ముత్యాలమ్మ , బోడ్రాయిలను దర్శించుకుని ముత్యాలమ్మ ఆలయం వద్ద గ్రిల్స్ ఏర్పాటు గురించి జడ్పీ చైర్మన్‌తో గ్రామ పెద్దలు ప్రస్తావించగా గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలు నాయక్, ఎంపీపీ బానోత్ సునీతరాందాస్, మాజీ సర్పంచ్ అరెంరవి, నాయకులు ఫత్తేమహ్మద్, భద్రు, రాంమూర్తి, నాగేశ్వరరావు, ఉపేందర్, వెంకన్న, సైదులు, కర్నాటి వెంకటేశ్వర్లు, కోరం సురేందర్, చందర్‌సింగ్, రాథోడ్, బోడా మంగీలాల్ నాయక్, భూక్యా సర్దార్, రావూరి సతీష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన దివ్యాంగులు మీ సేవలో స్లాట్ బుక్ చేసుకోవాలి

కామేపల్లి, మే 11 ప్రభాతవార్త: కామేపల్లి,సింగరేణి,ముదిగొండ మండలాలలోని అర్హులైన దివ్యాంగులు మీ సేవలో శుక్రవారం స్లాట్ బుక్ చేసుకోవాలని ఏపిఎం కట్టా సురేందర్‌బాబు గురువారం కోరారు.అర్హులైన దివ్యాంగులు ఆధార్‌కార్డు, ఫోటో తీసుకొని మీ సేవకు వెళ్ళి స్లాట్ బుక్ చేసుకోవాలని అన్నారు.ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ నెల 16వ తేదీన ఖమ్మం ప్రభుత్వ జిల్లా హాస్పిటల్‌లో జరిగే సదరం క్యాంపుకు మీ సేవ స్లిప్, ఆధార్ జిరాక్స్, ఫోటో,వైద్య పరీక్షల కాపీలతో హాజరుకావాలని అన్నారు.ఈ విషయమై ఎంపిడివో,ఎంసి సిబ్బంది ద్వారా దివ్యాంగులకు గ్రామ స్ధాయిలో సమాచారం ఇవ్వడం కూడా జరిగిందన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్లిబాబు యాదవ్



కామేపల్లి, మే 11 ప్రభాతవార్త: కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన చల్లా రమేష్, లక్ష్మీల కుమారుడు ప్రవీణ్, సునీతల వివాహ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ గురువారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు షేక్ ఫత్తేమహ్మద్, చల్లా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపులు సిగ్గు చేటు

### బ్రిజ్ భూషణ్‌ను అరెస్ట్ చేయాలని డిమాండ్



ఇల్లెందు, ప్రభాతవార్త : సీపీఐ అనుబంధ ఎస్‌ఎఫ్‌ఐడబ్ల్యూ ఇల్లెందు పట్టణ సమితి ఆధ్వర్యంలో మహిళా మల్లయోధులకు మద్దతుగా పట్టణ కేంద్రంలో గురువారం సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు కమటం చంద్ర, జిల్లా సమితి సభ్యురాలు కనకతార, సీపీఐ పట్టణ కార్యదర్శి బంధం నాగయ్యలు మాట్లాడుతూ ఒలంపిక్స్, కామన్వెల్త్ గేమ్స్ పతకాలేఏ ఆధిం,ఇ భానతదూశ కీర్తి పతాకాన్ని ప్రపంచం వ్యాప్తంగా చాటిన మహిళా మల్లయోధులపై బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషన్ శరణ్‌సింగ్ లైంగిక వేధింపులకు పాల్పడటం అవమానకరమని విమర్శించారు. బ్రిజ్‌భూషన్ వంటి నిందితులను కాపాడుతూ న్యాయం కోసం పోరాడుతున్న మహిళా క్రీడాకారులను అవమానపరుస్తూ బీజేపీ దేశం పరువు తీస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఉడత ఐలయ్య, చెరుకు సారయ్య, మౌలానా, సుధీర్, శ్రీలక్ష్మి, చంద్రకళ, కనకతార, ఎర్రమ్మ, జమున, ఎల్లమ్మ, శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటమ్మ సంతాప సభ ఏర్పాటు



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : ప్రజల బాధలే తన బాధలుగా జీవించిన నాయకురాలు దండు వెంకటమ్మ అని పీవోడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు బయ్యు శారద అన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో దండు వెంకటమ్మ సంతాపసభను ఇల్లెందులోని స్టేషన్ బస్తీలో నిర్వహించారు. ఈ సంతాప సభకు పట్టణ నాయకురాలు కొండపల్లి తులసి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో నాయకులు బయ్యు వరప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్, కూరపాటి పద్మ, భారతి, కమల పాల్గొన్నారు.

## చల్లా రంగయ్యను పరామర్శించిన మల్లిబాబు యాదవ్



కామేపల్లి, మే 11 ప్రభాతవార్త: కామేపల్లి మండలం బండిపాడు గ్రామానికి చెందిన చల్లా రంగయ్య సతీమణి చల్లా తిరుపతమ్మ మృతి చెందడంతో వారి కుటుంబాన్ని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ గురువారం పరామర్శించారు.ఆమె మృతి పట్ల తీవ్ర సంతాపంను కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతని వ్యక్తం చేశారు.తిరుపతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు షేక్ ఫత్తే మహ్మద్,చల్లా వీరన్న, కోటేశ్వరరావు, తురక నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు, తరలింపులో నిర్లక్ష్యం చేయొద్దు

**-పాడి క్లినర్లతోపాటు ట్రాక్టర్ క్లీనర్‌లను అందుబాటులో ఉంచండి**

**-లారీలు రాలేదని చెప్పొద్దు, వెంటవెంటనే దాన్యం తరలించండి**

**-నిర్వాహకులు, డిసిఓపై ఆగ్రహం : కలెక్టర్ శశాంక**

*నెల్లికుదురు, మే 11, ప్రభాతవార్త*





రైతుల వద్దనుండి ధాన్యం కొనుగోలు, తరలింపులో నిర్లక్ష్యం చేయొద్దని, పాడి క్లినర్లతోపాటు ట్రాక్టర్ క్లీనర్‌లను అందుబాటులో ఉంచండని, తరలింపకు లారీలు రాలేదని చెప్పొద్దు, నిర్వాహకులుగా మీరు సొంతంగా లారీలు పెట్టుకుని దాన్యం తరలించండి, బిల్లులు ఇస్తున్నాము కదా..! అని పిఏసిఎస్ కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, డిసిఓ ఖుర్షీద్‌పై కొనుగోలు కేంద్రం నిర్వాహణ తీరుపై జిల్లా కలెక్టర్ శశాంక ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన వరిధాన్యం, మొక్కల కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఆకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు పడ్తు న్నారని, తేమశాతాన్ని బట్టి వరి, మొక్కజొన్న దాన్యంను కొనుగోలు చేయడంతోపాటు వెంటవెంటనే తరలించాలన్నారు. నిర్వాహకులు రైతులకు టార్పాలిన్‌లు, పాడి క్లినర్‌లు అందుబాటులో ఉంచాలని, రైతులు వారివారి దాన్యం శుభ్రం చేసిన తరువాతనే కాంటాలు పెట్టించుకోవాలన్నారు. స్థానికంగా ఉన్న అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, అధికారులు అర్డీఓ రమేష్, తహశీల్దార్ యోగేశ్వర్‌రావు, ఎంపిడిఓ శేషాద్రీ, సివిల్‌సప్లై డిఎం కృష్ణవేణి, డిసిఏ ఖుర్షీద్, డిటి నారాయణరెడ్డి, మండల వ్యవసాయ అధికారి నెలకూర్తి రవీందర్‌రెడ్డి, సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి, సొసైటీ సిఈఓ బందారపు యాదగిరి, సిబ్బంది శ్రీనివాస్‌తోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తేమ సాకుతో రైతులను నిండా ముంచుతున్న వ్యాపారులు

**- 40 కిలోల బస్తాకు 5 నుండి 6 కిలోల కటింగ్**

**--మార్కెట్ గేటుకు ట్రాక్టర్లు అడ్డుపెట్టి నిరసన తెలిపిన రైతులు**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



రైతులు ఎండనక వాననక అహర్నిశలు శ్రమించి తమ రక్తాన్ని చమటగా మార్చి పండించిన పంటలను అమ్ముకోవడానికి వచ్చిన రైతులను వ్యాపారులు తేమ సాకుతో కటింగ్ పెట్టి నిండా ముంచుతున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకునే నాధుడే కరువయ్యాడని రైతులు వాపోతున్నారు. జమ్మికుంట మార్కెట్‌లో రైతులను నిండా ముంచుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. తేమ సాకు చెప్పి కటింగ్ ల పేరుతో 40 కిలోల బస్తాకి 5 కిలోల నుండి 6 కిలోల కటింగ్ చేస్తున్నారని దీని పైన అధికారులు ఎవరు పట్టించుకోవడంలేదని రైతులు ఏం చేయాలో తెలియక మార్కెట్ గేటు వద్ద లోడ్‌చేసిన ట్రాక్టర్ అడ్డం పెట్టి తమ నిరసన తెలిపారు. ఒక క్వింటాల్ 10 నుండి 15 కిలోలు కటింగ్ చేస్తే మేము ఎలా బతికిలేదని రైతులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

## మిల్లర్లలో మార్పు వచ్చేనా ?

*పాలకుర్తి, ప్రభాతవార్త.*

అకాల వర్షాలతో నిండా మునిగిన రైతులను కోత పేరుతో మిల్లర్లు నిలువు దోపిడీ చేస్తుండటంపై మావోయిస్టులు కన్నెర్ర చేశారు. వారి హెచ్చరికలతో నైనా మిల్లర్లలో మార్పు వచ్చేనా అనే అభిప్రా యాలు సర్వత్రా వ్యక్తమ వుతున్నాయి. మావోయిస్టు పార్టీ జయశంకర్, మహబూబాబాద్, వరంగల్, పెద్దపల్లి డివిజన్ కమిటీ కార్యదర్శి వెంకటేష్ బుధవారం అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎకరాకు 50వేల రూపాయలు ప్రభుత్వం చెల్లించాలని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం బేషరతుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మిల్లర్లు కూడా ఈ విషయంలో తమ వైఖరిని మార్చుకోవాలని అన్నారు. 5 కిలోల నుంచి పది కిలోల వరకు మిల్లర్లు తరుగు తీస్తున్నారని, రైతులు పెట్టిన పెట్టుబడులు రాక అప్పుల పాలై ఆత్మహత్య చేసుకుంటున్నారని జెఎండబ్ల్యూపి డివిజన్ కమిటీ కార ్యదర్శి వెంకటేష్ పేర్కొన్నారు. పేద రైతుల అప్పులు మాఫీ చేయాలని, కౌలు రైతులకు నష్టపరిహారం వర్తింపజేయాలని వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ హెచ్చరికలతోనైనా రైతులకు మేలు జరగాలని పలువురు రైతులు ఆశిస్తున్నారు. పాలకులు, ప్రతిపక్షాలకు చెందిన నాయకులు, మిల్లర్ల కోతల విషయంలో మిల్లర్లతో మాట్లాడిన న్యాయం జరుగడం లేదని రైతులు వాపోతున్నారు.

## లక్ష్మి నృసింహా ఆలయాన్ని దర్శించుకున్న మహిళా కమిషన్ చైర్‌పర్సన్

*ధర్మపురి, ప్రభాతవార్త :*



ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయాన్ని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునితా లక్ష్మారెడ్డి గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం పక్షాన అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఆలయంలోకి స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే స్వామివారి శేష వస్త్రంతో పాటు చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్, రెనవేషన్ కమిటీ సభ్యులు అక్కనపెల్లి సురేంధర్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టాఫీస్ మహిళల ఖాతాలకు పెరుగుతున్న ఆదరణ

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



ఇటీవల నూతనంగా ప్రారంభించిన పోస్టాఫీస్ మహిళా ఖాతాలకు అనూహ్య స ్పందన లభిస్తుందని గోదావరి ఖని పోస్టల్ ఇన్‌స్పె క్టర్ నరేష్ అరికాల ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని ప్రతి గ్రామంలో 100 ఖాతాలకు పైగా ప్రారంభించడం జరిగిం దని తెలిపారు. ఈఖాతాలో అమ్మాయిలు లేదా మహిళలు కనీసం వెయ్యి, గరిష్టంగా రూ. 2లక్షలతో ఈ అకౌంట్‌ను ప్రారంభించవచ్చునని తెలిపారు. ఈ డిపాజిట్లపై 7.5శాతం వడ్డీ ప్రతి త్రైమాసికానికి చక్ర వడ్డీతో దాదాపు 8శాతం వస్తుందని వివరించారు. ఒకసారి ఖాతా ప్రారంభించిన తరువాత 3 నెలల వరకు మళ్లీ తెరవరాదని, మొత్తంగా రెండు లక్షలు మంచిరాదని, ఒక సంవత్సరం తరువాత 40శాతం అమౌంట్‌ను విత్ డ్రా చేసుకోవచ్చని తెలిపారు. ఈ సువర్ణ అవకాశం ఇంకా కొన్ని రోజులు మాత్రమే అందుబాటులో ఉందని, మీ దగ్గరలోని పోస్టాఫీస్‌లో సంప్రదించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# తొర్రూరు వార్త

## శుభకార్యంలో తీవ్ర విషాదం

**-పెండ్లి కుమారుడు విద్యుత్‌షాక్‌తో మృతి**

**- విషాదంలో కుటుంబం,గ్రామం**

*మహబూబాబాద్ రూరల్, మే 11, ప్రభాతవార్త*



పచ్చని పందిరిలో పెండ్లి పీటలపై కూర్చోని ఏడడుగులు నడువాలనుకున్న వరుడు విద్యుత్‌షాక్‌తో మృతి చెందగా కుటుంబంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. వివరాల్లో వెళితే....మండలంలోని బ్రాహ్మణ పల్లి, లక్ష్మీపురం గ్రామ శివారు కొమ్ముగూడెంనకు చెందిన భూక్య యాకుబ్ (25) శుక్రవారం పెండ్లి ఉండగా ఇంటిలో వైర్లు సరిచేస్తుండగా ప్రమాధవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై అక్కడిక్కడే మృతిచెందాడు. శుక్రవారం పెండ్లి పీటలపై కూర్యోవల్సిన వరుడు మృతిచెందటంతో కుటుంబలో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

## జగిత్యాల ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంతో శిశువు మృతి

*జగిత్యాల, ప్రభాతవార్త :*



ఓ వైపు తెలంగాణ రాష్ట్ర సర్కార్ ప్రభుత్వాసుపత్రుల్లోనే పురుడు పోసుకోవాలని, అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నామంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది. కానీ పలు ఆసుపత్రుల్లో మాత్రం వైద్యుల నిర్లక్ష్యంతో రోగులు ఏమైపోతారో తెలియని పరిస్థితి నెలకొంటుంది. తాజాగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రిలో వైద్యులు నిర్లక్ష్యం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాతాశిశు కేంద్రంలో గంగాధర మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన శిశువు మరణించిన సంఘటనలో బాధిత కుటుంబ సభ్యులు చేసిన ధర్నాలో బిజెపి జగిత్యాల అసెంబ్లీ నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి తదితరులతో కలిసి అట్టి ధర్నాలో పాల్గొన్న బిజెపి జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ చిలుకమర్రి మదన్‌మోహన్, ఈకార్య క్రమంలో యువమోర్చా సారంగాపూర్ అధ్యక్షులు దీటి వెంకటేష్, సామల సతీష్, మోహన్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి తగున్యాయం చేసి, మాత శిశు కేంద్రంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇంత నిర్లక్ష్యంతో ఎలా వ్యవహరిస్తారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోగుల కుటుంబ సభ్యులతో పాటు బంధువులు కూడా ఆసుపత్రి వద్ద ఆందోళన చేస్తున్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్దమయ్యారు. నిర్లక్ష్యం చేసిన వైద్యులపై చర్యలు తీసుకోవాలంటూ ప్రతిపక్ష పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఎలిగేడులో గుడుంబా స్థావరాలుపై దాడి

*ఎలిగేడు, ప్రభాతవార్త :*

ఎలిగేడు మండల కేంద్రంలో గుడుంబా అమ్ము తున్నారని పక్కా సమాచారంతో పెద్దపల్లి ఎక్సైజ్ సీఐ ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎస్సై మనిషా రాథోడ్ ఆధ్వర్యంలో గుడుంబా శిబిరాలపై దాడి చేసి 100 లీటర్ల గుడుంబా పటికను నిల్వ ఉంచుకున్న కోట బూదమ్మ, కోట రాజయ్య అరెస్టుచేసి తహసీల్దార్ వద్ద బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై మనీషా రాథోడ్ తెలిపారు. కొంతకాలంగా రహస్యంగా వడ్డెరకాలనీలో గుడుంబా తయారు చేస్తూ విక్రయిస్తున్నారని నిషేధిత గుడుంబా తయారుచేసి అమ్మితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ రైడ్ లో హెడ్ కానిస్టేబుల్ శరత్, కానిస్టేబుల్స్ దిలీప్, మోషేను, కార్తీకులు పాల్గొన్నారు.

# మర్రిమిట్టలో పెద్దమ్మతల్లి పండుగ

**గూడూరు, మే 11, ప్రభాతవార్త**

మండలంలోని మర్రిమిట్ట గ్రామంలో గురువారం పెద్దమ్మతల్లి పండుగను జరుపుకున్నారు. గ్రామానికి చెందిన ఆదివాసీ కుటుంబాల ఆధ్వర్యంలో ఈ వేడుక నిర్వహించారు. ప్రతి సంవత్సరం పెద్దమ్మతల్లి పండుగ జరుపుకోవడం ఇక్కడి ఆదివాసీలకు ఆనవాయితీగా వస్తున్నది. ఈ క్రమంలో గురువారం కూడా పెద్దమ్మ తల్లికి పండుగ చేసిన ఆదివాసీ కుటుంబాలు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పెద్దమ్మతల్లి గుడి వద్ద ప్రత్యేక పూజలు జరిపి గ్రామాన్ని చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ పెద్దలు, గ్రామస్తులతో పాటు పలువురు ప్రముఖులు పెద్దమ్మతల్లి గుడికి వెళ్లి అమ్మవారిని దర్శించుకొని మొక్కుకున్నారు.



## బొడ్రాయి ప్రతిష్ట వేడుకలో ప్రముఖులు

**గూడూరు, మే 11, ప్రభాతవార్త**

మండలంలోని అటవీ ప్రాంతంలో ఉన్న ఎర్రకుంటతండాలో గురువారం నిర్వహించిన బొడ్రాయి పునఃప్రతిష్ట వేడుకలో పలువురు ప్రముఖులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహబూబాబాద్ ఎంపి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత, ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌లు వేరువేరుగా తండాకు వెళ్లి ఈ వేడుకలో పాల్గొని పూజలు జరిపి మొక్కుకున్నారు. అదేవిధంగా జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ముక్కా లక్ష్మణ్‌రావు, బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్‌నాయక్‌లు కూడా బొడ్రాయి పునః ప్రతిష్ట వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహించారు.

## వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే దొంతి

**నెక్కొండ, మే 11, ప్రభాతవార్త**



మండలంలోని బొల్లికొండ గ్రామానికి చెందిన సీపీవో బానోతు వెంకన్న కుమార్తె వివాహ కార్యక్రమానికి ఏఐసిసి సభ్యులు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, సర్పంచ్ బానోతు వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఈదునూరి సాయికృష్ణ, వరంగల్ జిల్లా ఎన్ఎస్‌యూఐ వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్‌నాయక్, మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు జాటోతు బిక్షపతి, మండల నాయకుడు బండి శివ, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## బాల్య వివాహం చేస్తే కఠిన చర్యలు-మానకొండూర్ తహసీల్దార్ లక్ష్మారెడ్డి



**మానకొండూర్, ప్రభాతవార్త :**

బాల్య వివాహం చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని మానకొండూర్ తాహసీల్దార్ లక్ష్మారెడ్డి తల్లిదండ్రులకు సూచించారు. గురువారం మండలంలోని పచ్చునూర్ గ్రామంలో బాల్య వివాహం చేయడానికి నిశ్చయించుకున్నారని గ్రామస్తుల సమాచారం మేరకు మండల తహసీల్దార్ లక్ష్మారెడ్డి, ఐసిడిఎస్, చైల్డ్ హెల్ప్‌లైన్, పోలీస్ శాఖ అధికారులు తల్లిదండ్రుల ఇంటి వద్దకు వెళ్లి బాల్య వివాహంపై అవగాహన కల్పించి వివాహాన్ని నిలిపి వేసినట్లు తెలిపారు. ఈనెల 14న వివాహం చేసేందుకు ముహూర్తం కూడా పెట్టుకున్నారు. అమ్మాయిలకు 18సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిపిఎస్‌డిసిపిఓ శాంత, నరేష్, ఎస్సై తిరుపతి, ఆర్ఐ సత్యనారాయణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, అంగన్వాడీ టీచర్ పాల్గొన్నారు.

## కంటావెలుగును సద్వినియోగం చేసుకోవాలి-సర్పంచ్ రుద్రవరం లక్ష్మీ



**మానకొండూర్, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపడుతున్న కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వెల్ది గ్రామసర్పంచ్ రుద్రవరం లక్ష్మీసాయికుమార్ అన్నారు. గురువారం మండలంలోని వెల్ది గ్రామంలో కంటివెలుగు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా గ్రామసర్పంచ్ రుద్రవరం లక్షీసాయికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గ్రామంలో ప్రతి ఒక్కరు కంటిచూపు పరీక్షలు చేసుకోవాలన్నారు. ఈనెల 25వరకు గ్రామంలో కంటివెలుగు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. పల్లెల్లోని ప్రజల కంటిచూపు సమస్యల పరిషారం కోసం రాష్ట్ర ప్రభుత్వం కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. అనంతరం కంటి అద్దాలను సర్పంచ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బియాబాని, వార్డు సభ్యులు బాబురావు, రవీందర్, వైద్యసిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## వారసంత బహిరంగ వేలం



**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండి పట్టణంలోని శుక్రవారం నిర్వహించే కూరగాయల వారసంతకు బహిరంగ వేలం నిర్వహించారు. 2023-24 సంవత్సరానికి గాను బహిరంగ వేలం నిర్వహించగా టేకు మల్లేశం, తాళ్లపల్లి రవి, ఎలిగేటి రాజేశం, నూనె చంద్రయ్యలు టెండర్ దరఖాస్తులు సమర్పించినారు. వీరి సమక్షంలో మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్ వేలం పాటను నిర్వహించారు. ప్రభుత్వ అప్‌సెట్ దర లక్ష యాభై వేలు రూపాయలు కాగా లక్ష ఎనభై రెండువేల రూపాయలకు టేకు మల్లేశం పాటపాడి కూరగాయల వారసంతను కైవసం చేసుకున్నాడు. ఈ కార్యక్రమంలో మేనేజర్ డి. ప్రశాంత్‌కుమార్, జూనియర్ సహాయకులు పి. రవీందర్, కె. శ్రీదర్ రెడ్డి, ఎన్నం అంజయ్య, తదితరులు పాల్గోన్నారు.

## గూడూరులో విఓఎల ర్యాలీ




**గూడూరు, మే 11, ప్రభాతవార్త**

తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు చెల్లించాలన్న డిమాండ్‌తో ఐకెపి విఓఎలు చేపట్టిన నిరవధిక సమ్మె గూడూరులో గురువారం నాటికి 25వ రోజుకు చేరుకుంది. ఈ క్రమంలో గురువారం సమ్మె శిబిరం నుండి మండల సమాఖ్య కార్యాలయం వరకు విఓఎలు ర్యాలీ నిర్వహించారు. గ్రామైక్య సంఘాల ప్రతినిధులు కూడా వీరికి మద్దతు ప్రకటించి ర్యాలీలో పాల్గొన్నారు. పొదుపు సంఘాల మహిళలకు అభయహస్తం కొనసాగిస్తూ ప్రతి సభ్యురాలికి బీమా సౌకర్యం కల్పించాలని, శ్రీనిధి నిధులు, పావలా వడ్డీ నిధులు వెంటనే సంఘాలకు జమ చేయాలని వారు డిమాండ్ చేసారు. అదేవిధంగా విఓఎల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. మండల సమాఖ్య పాలవర్గ ప్రతినిధులు కొట్టెం సునిత, రాధలు కూడా విఓఎల సమ్మెకు సంఘీభావం తెలుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల సమాఖ్య కార్యాలయంలో సిసిలకు వినతి పత్రం అందజేసారు.

## ఎస్ఎస్‌సిలో రాహుల్ ప్రతిభ

**కేసముద్రం, మే 11, ప్రభాతవార్త**



కేసముద్రం మండల కేంద్రానికి చెందిన ఎస్.రాహుల్‌గౌడ్ ఎస్ఎస్‌సిలో 10/10 జిపిఎ సాధించి తన ప్రతిభ చాటుకున్నాడు. స్థానిక ఒక ప్రైవేటు ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న రాహుల్ ఎస్ఎస్‌సి ఫలితాల్లో మండల టాపర్‌గా నలిచాడు. ఇదే పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న సిహెచ్ సర్వజిత్‌సేన్‌గౌడ్ 9.8 జిపిఎతో మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచాడు. ఉత్తమ ఫలితాలు సాధించిన ఈ విద్యార్థులను వారి తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు, పట్టణవాసులు అభినందించారు.

## కాంతారావు మృతి ఎన్డీకి లోటు



**గంగారం, మే 11, ప్రభాతవార్త**

సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ గంగారం గ్రామ సీనియర్ నాయకుడు పొడుగు కాంతారావు మృతి ఎన్డీ ఉద్యమానికి తీరని లోటని ఆ పార్టీ నాయకుడు పుల్లన్న ఆవేదన వ్యక్తం చేసారు. అనారోగ్యం కారణంగా కాంతారావు ఈనెల 10 అర్ధరాత్రి సమయంలో తుదిశ్వాస విడిచాడు. కాగా ఎన్డీ నాయకులు గురువారం కాంతారావు మృతదేహాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పుల్లన్న మాట్లాడుతూ కాంతారావు పార్టీ రహస్య ఉద్యమానికి కొరియర్‌గా ఎన్నో సేవలందించాడన్నారు. అమరుడు బూర్క పెద్ద వెంకటయ్యతో కలిసి అనేక పోరాటాలలో పాల్గొని నాయకత్వం వహించాడని, ఆయన మృతితో ఈ ప్రాంత ఉద్యమానికి ఎంతో నష్టం సంభవించిందని అన్నారు. సంతాపాన్ని తెలిపిన వారిలో పార్టీ మండల నాయకులు పూనెం పాపారావు, బానోతు లక్ష్మణ్, చింత బాలయ్య, పొడుగు సురేష్, నర్సయ్య పాల్గొన్నారు.

# గిరకతాటిచెట్టు ఎక్కి కల్లుతీసిన మంత్రి ఎర్రబెల్లి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామంలో గత మూడుసంవత్సరాల క్రితం తాను పంపిణీచేసిన గిరకతాడుకి కల్లు పారుతుండడంతో గమనించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గురువారం గిరక తాటిచెట్టు ఎక్కి కల్లుతీసి ఆ కల్లును తాగారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులను ప్రోత్సహిస్తూ అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. గీత కార్మికులు ఉపాధికోసం గిరకతాటి చెట్లను పంపిణీ చేయడంతో ఇప్పుడు గిరకతాడిచెట్టు ద్వారా వచ్చే కల్లుతో వారు ఉపాధి పొందడం ఆనందంగా ఉందన్నారు. హైదరాబాద్‌లో ప్రారంభించిన నీరాకేఫ్ మంచి స్పందన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.



# పట్టణ సమస్యలపై గళమెత్తుతున్న రాణా



నర్సంపేట, మే 11, ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ నాయకులు గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి పట్టణంలో ఉన్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గత వారం రోజుల నుండి పట్టణంలోని పలు వార్డులలో తిరుగుతున్న రాణాకు ప్రజలు అనేక సమస్యలను వెల్లగక్కుతున్నారు. ఇప్పటి వరకు ఐదు వార్డులలో పర్యటన చేపట్టిన రాణా ప్రతి వార్డులో మంచినీటి సమస్య, డ్రైనేజి సమస్య, వీది దీపాల సమస్యతో పాటు ప్రభుత్వం ప్రకటించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు, పెన్షన్‌ల విషయమై ప్రజల నుంచి వినతులు వస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉండటంతో లెనిన్‌నగర్, కాళోజినగర్ ఏరియాలలో చిన్న చిన్న నీటి గుంటలలో నీరు నిల్వడంతో విపరీతమైన దోమలు, పందులు సంచరించడం వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అభివృద్దే ద్యేయంగా పనిచేస్తున్నానంటున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి వార్డులు తిరిగితే అసలు సమస్యలు బయటపడుతాయని, పట్టణాన్ని స్మార్ట్ సిటి అందమైన పట్టణంగా సుందరీకరణ చేస్తానని గతంలో విడుదల చేసిన బ్రోచర్ ప్రకారం పనుల్లో ఏ ఒక్క పని పూర్తి కాలేదన్నారు. పట్టణ సమస్యలపై తాను ప్రజల నుండి వివరాలు సేకరిస్తుంటే ఎమ్మెల్యే మాత్రం రాజకీయ కక్షతో కొంత మంది స్థాయి లేని వాళ్ల అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని పత్రికా ముఖంగా విమర్శించడం సరికాదన్నారు. 2018లో రాజకీయ రంగ ప్రవేశం చేసిన నేను బిఆర్ఎస్ పార్టీలో చేరిన తాను ఎవరి ప్రయోజనం కోసం పనిచేసానో వారికి తెలుసన్నారు. నియోజకవర్గంలో యువకుల సంక్షేమమే ద్యేయంగా పలు కార్యక్రమాలు చేపట్టానని ఏ గ్రామంలో ఏ నిరుపేదకు ఆపతి వచ్చిన తాను పార్టీలకు అతీతంగా ముందుండి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రజా సమస్యలే ద్యేయంగా ముందుకు పోతున్నానని గిట్టని అధికార పార్టీ నాయకులు నాపై లేని పోని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. అధికార పార్టీ నాయకులకు దమ్ముంటే ఆయా వార్డులలో తిరిగితే సమస్యలు తెలుస్తాయన్నారు. కొన్ని వార్డుల్లో పర్యటిస్తున్న సమయంలో కొంత మంది మహిళలకు కౌన్సిలర్లు సిలెండర్లు, పెన్షన్లు ఇస్తామంటూ ఆరోపణలు వచ్చాయని తాను వెల్లడిస్తే పనిగట్టుకొని వ్యతిరేకంగా చెప్పించడం వారి అవినీతి కోసం ప్రయత్నిస్తున్నారన్నారు. ఇంతకాలం నియోజకవర్గంలోని గ్రామాలు గ్రామాభివృద్ధి సంక్షేమం కోసం పనిచేశానని కొన్ని రోజుల పాటు 24 వార్డులు తిరిగి సమస్యలు వెలికి తీస్తానన్నారు. ప్రస్తుతం బిజెపి పార్టీలో ఉన్న నేను పార్టీ ఎదుగుదలకు పనిచేస్తూనే నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై స్పందిస్తానని తెలిపారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా తాను ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల నాయకుడిగా పేరు తెచ్చుకుంటానని ఇందుకోసం తాను చేస్తున్న కార్యక్రమాలకు యువతులు మహిళలు, ఇతర ప్రజల నుండి మంచి స్పందన వస్తుందన్నారు. తన ఎదుగుదలను ఓర్వలేని అధికార పార్టీ నాయకులు అనవసరమైన ఆరోపణలు చేయడం మానుకొని అభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు.

## ఎంసీహెచ్ ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీచేసిన కలెక్టర్

జనగామ రూరల్, మే11 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలోని చంపక్‌హిల్స్‌లోగల ఎంసీహెచ్ ఆస్పత్రిని గురువారం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలని, ఆస్పత్రికి వచ్చిన ప్రతీ గర్భిణీ స్త్రీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, ఓపీ రిజిస్ట్రేషన్ అయిన తరువాత కౌన్సిలింగ్ నిర్వహించి పరీక్షలు ఆస్పత్రిలోనే జరగాలని, స్కానింగ్‌లు కూడా ఆస్పత్రిలోనే జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగా వచ్చినటువంటి డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ సుగుణాకర్‌రాజు, ప్రోగ్రాం ఆఫీసర్ ఎంసీహెచ్ డా. రవీందర్, ఎంసీహెచ్ డాక్టర్లు, గైనకాలజిస్టులు పాల్గొన్నారు. అనంతరం నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీని పనితీరును ఇంజనీర్లతో కలిసి సమీక్షించారు.





# మంత్రి వద్దకు సిఎం నిధుల పంచాయితీ

(మొదటి పేజీ తరువాయి..)

తాము ఏమి గొంతమ్మకోర్కెలు కోరడంలేదని సియం విడుదల చేసిన నిదుల నుండి ప్రతి వార్డుకు కోటి ఇవ్వాలని కోరామని కాని ఎమ్మెల్యేతన ఇస్టాను సారంగా వ్యహరిస్తూ అసలు మమ్మల్సి కౌన్సిలర్లుగా కూడా గుర్తించె పరిస్థితి లేకుండా పోయిందని. మా వార్డులకు ఇచ్చె నిదులు ఇస్తే తాము వార్డుల్లోఎక్కడ అవసరం ఉందో గుర్తించి అక్కడ అభివృద్ధి పనులు చేపడుతామని చెప్పినా, వినింపిచుకోక పోగా అసలు మాకు తెలియకుండానే తనకు నచ్చినవారితో పనులు చేయించడం ఏమిటని మంత్రిని అడిగారు.తాము కూడా ప్రజలు ఓట్లు వేస్తేనే గెలిచివచ్చామని అవిషయంను ఎమ్మెల్యే గుర్తించడం లేదని తెలిపారు. కౌన్సిలర్లు సమావేశమై ఎక్కడ అవసరమో గుర్తించి అక్కడ పనులు చేయించాల్సిన బాద్యత ఉంటుంది . కాని ఈ మున్సిపాల్టీలో మాత్రం మున్సిపల్ చైర్మన్ ,కమిషనర్‌లు ఎమ్మెల్యేకు వంత పాడుతూ నిబందనలను తుంగలో తొక్కుతున్నారని తెలిపారు. కలెక్టర్‌కు కూడా వినతిపత్రం ఇచ్చామని ఇదే విషయంపై ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవిందర్ రావును కలిసి విన్నవించుకున్న విషయం విదితమే. ఇదే రోజు యంపి కవితకు కూడా విన్నవించుకున్నారు. మంత్రిని కలిసి నిదులను అన్నివార్డులకు సమానంగా మంజూరు చెయ్యాలని కోరారు .మంత్రిని కలిసినవారిలో సిపియం ఫ్లోలీడర్ సూర్నపు సోమయ్య,సిపిఐ ఫ్లోలీడర్ అజయ్‌సారది.కాంగ్రెస్ కౌన్సిలర్ పోతురాజు అదికారపార్టీకి చెందిన కౌన్సిలర్ ఎడ్ల వేణులతో పాటు సిపిఐ సిపియం,కాంగ్రెస్,బిఆర్ఎస్ కౌనిలర్లు 15మంది వినతిపత్రం ఇచ్చినవారిలో ఉన్నారు.

# ములుగు డీఎస్పీకి ఆంత్రిక్ సురక్ష సేవా పథకం

### హోం మంత్రి చేతుల మీదుగా అందజేత

### అభినందించిన ములుగు ఎస్పీ, ఓఎస్డి






ములుగు, మే 11, ప్రభాతవార్త :

ములుగు డీఎస్పీ రవీందర్ తో పాటు వెంకటాపురం సిఐ శివ ప్రసాద్, సిసిఎస్ సిఐ రవీందర్ లకు ఆంత్రిక్ సురక్ష సేవా పథకం వరించింది. ఈ మేరకు హైదరాబాద్‌లో హోం మ ంత్రి మహమూద్ అలీ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఈ పథకం మావోయిస్టు ప్రభాల్యం ఉన్న ప్రాంతాల్లో సమర్థవంతంగా పనిచేసిన పోలీసు ఆఫీసర్లకు ప్రతి రెండేళ్లకు ఒకసారి అందజేశారు. 2019 సంవత్సరానికి గాను ములుగు డీఎస్పీ ఎన్. రవీందర్, సిఐ వెంకటాపురం శివ ప్రసాద్, సిసిఎస్ సిఐ రవీందర్‌లను ఈ అవార్డుకు ఎంపిక చేసి అందజేశారు. అవార్డు అందుకున్న డీఎసీ ్పని, సిఐలను ములుగు ఎస్పీ గౌస్ ఆలం, ఓఎస్డి అశోక్ కుమార్‌లు అభినందించారు.

# రైతుల లబ్ధికోసం దాన్యం కొనుగోలు కేంద్రాలు

### ప్రభుత్వం రైతుల కోసమే సౌకర్యం

### దళారులను ఆశ్రయించి నష్టపోవద్దు ..

### బీరెల్లిలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రం



తాడ్వాయి, ప్రభాతవార్త :

రైతుల సౌకర్యం కోసం ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని బీరెల్లి సర్పంచ్ జాగ చంద్రం అన్నారు. మండలంలోని బీరెల్లి గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నిర్వహకులు దాయ వెంకన్న కొనుగోలు కేంద్రాన్ని నిర్వహిస్తూ చుట్టుపక్కల గ్రామాల రైతులకు లబ్ధిపొందే విదంగా కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్నారని తెలిపారు. బీరెల్లి పరిధిలోని ఆయా గ్రామాల రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. రైతులకు అనుగుణంగా ఈ కేంద్రం అందుబాటులో ఉంటుందన్నారు. రైతులకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందన్నారు. ప్రభుత్వ కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించినట్లు అయితే అన్ని విధాలుగా సౌకర్యంగా ఉంటుందన్నారు. సహకార సంఘం డైరెక్టర్‌లు ఈ సంఘం ద్వారా రైతులకు సహాయ సహకారాలు అందిస్తారన్నారు. ఖరీఫ్ సీజన్ కాకుండా రబీ సీజన్‌లో కూడా రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రంలో విక్రయించినట్లు అయితే లాభసాటిగా ఉంటుందన్నారు. ఏ విషయమైన సమస్యలు ఉన్నట్లు అయితే ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహకులను సంప్రదించి వారి సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. వర్షాకాలంలో కాకుండా రబీ సీజన్‌లో కూడా కొనుగోలు కేంద్రం ఎంతో లబ్ధి చేస్తుందన్నారు. బీరెల్లి కేంద్రం ద్వారా చుట్టుపక్కల గ్రామాలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెజ్జూరి శ్రీనివాస్, ఉపసర్పంచ్ వంగరి అనసూర్య, సదానందం, మెంటని శ్రీనివాస్, వార్డుమెంబర్‌లు, మాజీ సింగిల్‌విండో డైరెక్టర్‌లు గాదె శివ, వంగరి పుల్లయ్య, వంగరి సురేష్, గడిదాసు సత్యం, నూశెట్టి లక్ష్మణ్, రాము, గాదె సురేష్, భాసాని సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.